

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 16, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు






# శివోహం

## ముత్యాల తలంబ్రాలతో మురిసిన 'ముక్తీశ్వరుడు'..

- కనుల పండువగా ముక్తీశ్వర కళ్యాణ వేడుక..
- ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ దంపతులు
- కిక్కిరిసిన కాళేశ్వరం..పరవశించిన పుణ్యక్షేత్రం..
- సరిహద్దులు దాటి వచ్చిన భక్తి..మహా, ఛత్తీస్‌ఘడ్ నుంచి పోటెత్తిన భక్తజనం
- నది హరతిని వీక్షించిన కలెక్టర్ దంపతులు, అధికారులు
- హంస వాహనంపై స్వామి వారి తెప్పోత్సవం నిర్వహణ

2లో

మహదేవపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి సన్నిధిలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఆదివారం జరిగాయి. పర్వదినాన్ని పురస్కరించుకొని వేకువజాము నుండే భక్తులు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ముందుగా భక్తులు గోదావరి ఘట్‌ల వద్దకు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామి వారిని క్యూలైన్‌లలో నిల్చొని దర్శించుకున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.



2లో

# ఓం నమశ్శివాయ

**శివనామ స్మరణలతో మారుమ్రోగిన రామప్ప దేవాలయం.. వెల్లి విరిసిన ఆధ్యాత్మిక వైభోగం**

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మొదలుకొని అర్థరాత్రి వరకు ఓం నమశ్శివాయ అంటూ భక్తుల శివనామ స్మరణలతో రామప్ప దేవాలయం మారు మ్రోగుతూ కిటకిటలాడింది. పాలంపేట గ్రామంలో యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప దేవాలయం వేలాదిమంది భక్తులతో కిటకిటలాడింది.



## ప్రభుత్వ స్థలం కాపాడండి..

# మహాప్రభో...

- మొగిలిచర్లలో కబ్జాకు గొరౌతున్న కాకతీయులకు పుట్టకోట..
- విహార యాత్ర కోసం కోట మైసమ్మ ప్రాంతం ఏర్పాటు..
- పేదల గుడిసెల కోసం ఎంసిపిఐయు పోరాటం
- ఇప్పటివరకు 200ఫిట్ కేసులు,5 హత్యాయత్నం కేసులు
- నేడు కబ్జా చేసి వెంచర్ లో కలుపుకున్న రియల్టర్..
- నాడు పేదల కోసం పోరాటాలు నేడు మోనాలు
- కలెక్టర్ ప్రభుత్వ స్థలం కాపాడాలని ప్రజలనుండి డిమాండ్

2లో

వరంగల్ సిటి ఫిబ్రవరి15 ప్రభాతవార్త

12వ శతాబ్దం కాకతీయుల పాలనలో కాకతీయ చక్రవర్తి గణపతిదేవుల కాలం నుండి రాణి రుద్రమ దేవి వరకు కాకతీయుల రాజ్య పరిధి చుట్టూ ఏడంచల భద్రత ఏర్పాటు చేసుకున్నారు. శత్రు మూకలు ప్రవేశించకుండా ద్వి ప్రాకార కోటలను అత్యంత శక్తివంతంగా నిర్మించినట్లు చరిత్ర ఆనవాళ్లు చెబుతున్నాయి. ద్విప్రాకారాలలో మూడవ ప్రాకారము మట్టి కోటతో నిర్మితమై ఉండగా ఈయొక్క మట్టి కోట నుండి 40 అడుగుల ఎత్తులో సుమారు 200 ఫీట్ల వెడల్పుతో ఉండేదని బయటపడిన ఆనాటి శాసనాలు, అక్కడక్కడ కనిపిస్తున్న మట్టి (పుట్ట కోట) ఆనవాళ్లు దర్శనం ఇస్తున్నాయి. అలా శత్రు దుర్భేద్యంగా నిర్మించిన కోట కట్టడాలు వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం పోతరాజు పల్లి, కోట గండి, వంచనగిరి, వెంకటాపురం, బొల్లికుంట, ఐనవోలు, కొండపర్తి, కాజీపేట, ఆటో నగర్, పైడిపల్లి, రెడ్డి పాలెం, మొగిలిచర్ల గ్రామాల మీదుగా విస్తరించి ఉండేదని కాకతీయుల చరిత్ర కారులు చెబుతున్నారు. అనతి కాలంలో పోతురాజు పల్లి, వంచనగిరిలో బయట పడ్డ శిలలు, శాసనాలు కూడా కొన్ని ఆధారాలను సూచిస్తున్నాయి.

# ప్రభుత్వ స్థలం కాపాడండి..

మొగిలిచర్లలో కబ్జాకు గౌరౌతున్న కాకతీయులకు పుట్టకోట..

విహార యాత్ర కోసం కోట మైసమ్మ ప్రాంతం ఏర్పాటు..

పేదల గుడిసెల కోసం ఎంసిపిఐయు పోరాటం

ఇప్పటివరకు 200ఫిట్ కేసులు, 5 హత్యాయత్నం కేసులు

నేడు కబ్జా చేసి వెంచర్ లో కలుపుకున్న రియల్టర్..

నాడు పేదల కోసం పోరాటాలు నేడు మోనాలు

కలెక్టర్ ప్రభుత్వ స్థలం కాపాడాలని ప్రజలనుండి డిమాండ్

వరంగల్ సిటి ఫిబ్రవరి15 ప్రభాతవార్త

12వ శతాబ్దం కాకతీయుల పాలనలో కాకతీయ చక్రవర్తి గణపతిదేవుల కాలం నుండి రాణి రుద్రమ దేవి వరకు కాకతీయుల రాజ్య పరిధి చుట్టూ ఏడంచల భద్రత ఏర్పాటు చేసుకున్నారు. శత్రు మూకలు ప్రవేశించకుండా ద్వి ప్రాకార కోటలను అత్యంత శక్తివంతంగా నిర్మించినట్లు చరిత్ర ఆనవాళ్ల చెబుతున్నాయి. ద్విప్రాకారాలలో మూడవ ప్రాకారము మట్టి కోటతో నిర్మితమై ఉండగా ఈయొక్క మట్టి కోట నుండి 40 అడుగుల ఎత్తులో సుమారు 200 ఫీట్ల వెడల్పుతో ఉండేదని బయటపడిన ఆనాటి శాసనాలు, అక్కడక్కడ కనిపిస్తున్న మట్టి (పుట్ట కోట) ఆనవాళ్ల దర్శనం ఇస్తున్నాయి. అలా శత్రు దుర్భేద్యంగా నిర్మించిన కోట కట్టడాలు వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం పోతరాజు పల్లి, కోట గండి, వంచనగిరి, వెంకటాపురం, బొల్లికుంట, ఐనవోలు, కొండపర్తి, కాజీపేట, ఆటో నగర్, పైడిపల్లి, రెడ్డి పాలెం, మొగిలిచర్ల గ్రామాల మీదుగా విస్తరించి ఉండేదని కాకతీయుల చరిత్ర కారులు చెబుతున్నారు. అనతి కాలంలో పోతురాజు పల్లి, వంచనగిరిలో బయట పడ్డ శిలలు, శాసనాలు కూడా కొన్ని ఆధారాలను సూచిస్తున్నాయి. గత కొన్ని ఏళ్లుగా కొంతమంది దళారులు కలిసి అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటు, కోట కట్ట భూములపై పడి కబ్జా చేస్తున్నారు. మొగిలిచర్ల ప్రాంతంలో కోట మైసమ్మ దేవాలయం వద్ద వెనుక ఉన్న కోట కట్ట స్థలం భూమిని మొగిలిచర్ల గ్రామస్తులు చదును చేసి విహారయాత్ర ప్రాంతంగా చేయాలని భావించారు. అదే స్థలం లో ఎంసిపిఐ యు పార్టీ వారు పేదల కోసం గుడిసెలు వేశారు. ఈ క్రమంలో మొగిలిచర్ల గ్రామస్తులు, ఎంసిపిఐయు పార్టీ, పేదలు ఇరు వర్గాల గొడవలు చేయడంతో దాదాపు వందకు పైగా ఫిట్ కేసులు, హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. ఎట్టకేలకు గుడిసెలు వేసుకొని 15 ఏళ్లకు పైగా జీవిస్తున్న క్రమంలో వెంచర్ నిర్వాహకులతో గుడిసె లీడర్లు, పలువురు చేతులు కలిపి గుడిసెలను నేలమట్టం చేశారు. ఇలా ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవుతున్న రెవెన్యూ, కుడా, మున్సిపల్, పురావస్తు, మైనింగ్, ఎండోమెంట్ శాఖల అధికారులకు పట్టింపు లేక పోవడంతో స్వయం గా వరంగల్ జిల్లా కలెక్టర్ చొరవ చూపి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గుడిసెలను తొలగించిన రియల్టర్ మొగిలిచర్ల కోట మైసమ్మ దేవాలయం ప్రాంతంలో సుమారు రెండు ఎకరాల పై నే కాకతీయుల కు చెందిన కోట కట్ట పై 2011లో గుడిసెలు వేసుకొని పేదలు జీవిస్తున్నారు. ఈ మధ్య కాలంలో రియల్టర్ తన వెంచర్ కు దారి కోసం గుడిసె లీడర్లతో చేతులు కలిపి అర్ధరాత్రి దాదాపు తొమ్మిది గుడిసెలు నెలమట్టం చేశారని బాధితులు తెలిపారు. గుడిసెలు ఉంటే వెంచర్ తో కోట్ల నష్టం జరుగుతుందని, భావించి తెలివిగా పక్కా ప్లాన్ చేసి డబ్బు ఆశ చూపి ఆ భూములకు ఏలాంటి సంబంధం లేని దిక్కు మొక్కు లేనోళ్ళతో సంతకాలు, వీడియోలు తీసుకున్నారని పలువురు చర్చించు కుంటున్నారు. నాడు పోరాటంనేడు మోనం కోటకట్టపై 2011 లో ఎంసిపిఐ యు పార్టీ ఇల్లు లేని నిరుపేదల కోసం ముందుండి ప్రభుత్వంతో, మొగిలిచర్ల గ్రామస్తులతో పోరాటం చేసి గుడిసెలు వేసి పేదలకు పంచారు. అలుపెరుగని పోరాటం చేసిన ఎర్ర జెండా నీడన జీవనం సాగిస్తున్నారు. ఈ మధ్య కాలంలో గుడిసెల వెనుక వెలిసిన వెంచర్ తో ఎర్ర పార్టీ లీడర్ కు అమ్ముడుపోయాయని బాహాటంగానే పేరు ను వినిపించారు. పేదల కోసం అప్పుడు పోరాటం చేసి ఇండ్లు నిర్మించిన ఎంసిపిఐయు పార్టీ. ఇప్పుడు అవే గుడిసెలు కూలగొట్టిన ఎందుకు మోనంగా ఉంటుందని బాధితులు, పలువురు ప్రశ్నిస్తున్నారు.

**ఆ స్థలం కోసం హత్యాయత్నం కేసులు : అడుప రమేష్**



2011 సంవత్సరంలో కోట మైసమ్మ దేవాలయం కోట కట్ట ప్రాంతం పార్క్ ల చేసి విహారయాత్ర ప్రాంతం గా చేయాలని మొగిలిచర్ల గ్రామస్తులు పూనుకున్నారు. ఆ సమయంలో ఎంసిపిఐయు పార్టీ తరుపున గుడిసెలు వేశారు. ఆ సమయంలో ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవల వలన మొగిలిచర్ల గ్రామస్తుల పై 200ఫిట్ కేసులు, 5 హత్యాయత్నం, ఎస్సి, ఎస్టి కేసులు నమోదయ్యాయని కేసుల చుట్టూ తిరిగామని బాధితులే స్వయంగా తెలిపారు. అప్పుడు మాపై కేసులు పెట్టి ఇప్పుడు మీరు చేస్తున్నది ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నిలువ నీడ లేకుండా చేసిన బాధ్యులను విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

**ఆక్రమణకు గురైనది వాస్తవమే : కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి గోవర్ధన్ రాజ్**



ఎమ్ హెచ్ నగర్, ఎమ్ పి ఆర్(లక్ష్మి టౌన్ షిప్) నగర్, ఇందిరమ్మ నగర్, చాకలి ఐలమ్మ నగర్, పోగుల ఆగయ్య నగర్ లో కొంత మంది రాజకీయ నాయకులు అధికారుల అండదండలతో గుడిసెలకు సంబంధించిన ప్రభుత్వ భూములను అమ్ముకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఐలమ్మ నగర్ చెరువు శిఖం, పోగుల ఆగయ్య నగర్ లో కొంత మంది ప్రభుత్వ స్థలంలో వేసిన గుడిసెల స్థలాలు ఆక్రమనకు గురైనది వాస్తవమేనని చెబుతున్నారు. రెవెన్యూ, సంబంధిత అధికారులు మోనంగా ఉండడం సరైంది కాదని తప్పకుండా వీటి పై పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు. కబ్జాలు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్న రాజకీయ నాయకులు, పలుకుబడి కల్గిన రియల్టర్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఓం నమశ్శివాయ

శివనామ స్మరణలతో మారుమ్రోగిన రామప్ప

దేవాలయం.. వెల్లి విరిసిన ఆధ్యాత్మిక వైభోగం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మొదలుకొని అర్ధరాత్రి వరకు ఓం నమశ్శివాయ అంటూ భక్తుల శివనామ స్మరణలతో రామప్ప దేవాలయం మారు మ్రోగుతూ కిటకిటలాడింది. పాలంపేట గ్రామంలో యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప దేవాలయం వేలాదిమంది భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి అభిషేకాల కోసం భక్తులు క్యూ లైన్ లో గంటలపాటు వేచి చూశారు కానీ భక్తుల తాకిడి పెరగడంతో అభిషేకాలు అర్చనలు వీలు కాకపోవడంతో స్వామివారిని దర్శించుకుని తృప్తి చెందారు. శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తులు ఆధ్యాత్మిక భక్తి భావంతో పూజలు చేశారు. దేవాలయం కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య, ఈవో బిల్లా శ్రీనివాస్, భక్తుల దర్శనాలు త్వర త్వరగా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ములుగు డిఎస్పి కిషోర్ కుమార్, సీఐ సురేష్, ఎస్సై చల్ల రాజు, ఆధ్వర్యంలో 200 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి తాసిల్దార్ గిరిబాబు ఎంపీడీవో రాజు సంబంధిత అధికారులు జాతరను పర్యవేక్షించారు. జాతరలో వైద్య శిబిరం మహాశివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయం ప్రాంగణంలో మండల వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రధమ చికిత్స వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో మొదటి రోజు సుమారు 300 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ వైద్య శిబిరం 17వ తేదీ మంగళవారం వరకు ఉంటుందని భక్తులు సేవలను వినియోగించుకోవాలని శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషిత, డాక్టర్ చందన, పిడిఎంఒ మాడిశెట్టి శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శోభ, పీహెచ్ఎన్ఓ, మరియు ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గంగిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి సరఫరా గంగిశెట్టి శ్రీనివాస్ సేవలు అభినందనీయం: అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీమహాశివరాత్రిని పురస్కరించుకుని రామప్ప దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం కీ:శే: గంగిశెట్టి సరస్వతి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్ దాతగా ఉచిత శుద్ధి చేయబడిన త్రాగునీటి కేంద్రాన్ని ములుగు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా రామప్పలో ఉచిత త్రాగునీరు అందించడం గొప్ప విషయమని మహేందర్ జీ అభినందించారు. కార్యక్రమంలో వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు, రామప్ప ఆలయ కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య, ఈ.ఓ శ్రీనివాస్, రామప్ప ఆలయ కమిటీ సభ్యులు, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పిట్టల మధు, కోటి, ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు డి.బలరాం రెడ్డి, ఎస్. రవీందర్ రెడ్డి, పి. నాగరాజు, సి హెచ్. రమేష్, ఏ. రాజు, ఎం రమేష్, ఎస్ రవీందర్, సోమనర్సయ్య, ఎన్. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం శివమయం...

-ముత్యాల తలంబ్రాలతో మురిసిన 'ముక్తీశ్వరుడు'..

-కనుల పండువగా ముక్తీశ్వర కళ్యాణ వేడుక..

-ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ దంపతులు

-కిక్కిరిసిన కాళేశ్వరం..పరవశించిన పుణ్యక్షేత్రం..

-సరిహద్దులు దాటి వచ్చిన భక్తి..మహ, ఛత్తీస్‌ఘడ్ నుంచి పోటెత్తిన భక్తజనం

-దాహార్తిని తీర్చిన అధికార యంత్రాంగం..భక్తులకు మజ్జిగ, మంచినీటి పంపిణీ..

-నది హరతిని వీక్షించిన కలెక్టర్ దంపతులు, అధికారులు

-హంస వాహనంపై స్వామి వారి తెప్పోత్సవం నిర్వహణ



మహదేవపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి సన్నిధిలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఆదివారం జరిగాయి. పర్వదినాన్ని పురస్కరించుకొని వేకువజాము నుండే భక్తులు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ముందుగా భక్తులు గోదావరి ఘట్‌ల వద్దకు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామి వారిని క్యూలైన్‌లలో నిల్చొని దర్శించుకున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. మహ శివరాత్రి సందర్భంగా కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవంకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి పాల్గొన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు హాజరైనారు. కలెక్టర్ దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి శుభానంద దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించారు. శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ దంపతులు, కలెక్టర్ తల్లిదండ్రులు, భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మరియు శివపార్వతుల దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షి ంచారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని సురక్షి త త్రాగునీటి సౌకర్యం సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందరు అధికారులు సమన్వయంతో పని చేస్తూ భక్తులందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం వేద ఘోష మంగళ వాయిద్యాలతో త్రివేణి సంఘమం వద్ద హంస వాహనంపై స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం మొదటి సారిగా అత్యంత వైభవంగా నిర్వహించారు. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన తెప్పోత్సవం, గోదావరి హారతి కార్యక్రమాన్ని కుటుంబసమేతంగా తిలకించారు. హంస వాహనంపై పార్వతి పరమేశ్వరుల విగ్రహాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, ఆలయ ఈఓ మహేష్, సిబ్బంది, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, అర్చక సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు గ్రామానికి చెందిన శ్రీరామోజు ఉపేంద్ర చారి (సైకిల్ షాప్ ఉపేందర్) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాదరపు ప్రతాప్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ గౌడ్ మృతుని స్వగృహానికి చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.చారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుండే కుమారస్వామి, తోట రాము, గుగులోత్ రవి, గట్ల కుమార్, ఎనగందుల మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జంగాలపల్లి తండాలో సేవాలాల్ జయంతి



నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

నర్సంపేట మండలం జంగాలపల్లి తండాలో నవభారత బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండా యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ బోధనలు, సేవలు గుర్తుచేసుకున్నారు. బంజారా సమాజ అభివృద్ధికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి మరువలేనిదని, యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పెద్ది స్వప్న

నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మాదన్నపేట చెరువు కట్టపై శివాలయంలో వరంగల్ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16 వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు మచ్చిక నర్సయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్

హన్మకొండ టౌన్ ఫిబ్రవరి 15, ప్రభాతవార్త,

:ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులి రజనీకాంత్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతిని కేసీఆర్ సెలవు దినంగా, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని అన్నారు. ఈ సమస్త జీవకోటికి మాతృరూపం స్వీకరించాలని సేవాలాల్ బోధించారని తెలిపారు. హింస పాపమని, మత్తు, ధూమ పానం మానవాళికి శాపం అని అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ మహిమలు అద్భుతమైనవని అన్నారు. సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల బాబు రావు, నాయకులు దువ్వ కనకరాజు, కోటేశ్వర్ రావు, కొండ్ర శంకర్, పొల్లపెల్లి రామ్మూర్తి, మూటిక రాజు, వరుణ్, బంటీ, సారిక, దేవేందర్, సంపతి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శలు, ఆర్థికసాయం అందచేత



నర్మెట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రానికి చెందిన జిపి పారిశుద్ధ్య సిబ్బంది గడ్డం లచ్చుమ్మ భర్త బాలనరసు, ఆగాపేటకు చెందిన మేడబోయిన రాములు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కాగా నర్మెటలో సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించగా, ఆగాపేటలో సర్పంచ్ డాక్టర్ పగిడిపాటి రాజు ఫ్రీజర్ సౌకర్యం కల్పించి ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉప సర్పంచులు కొలెపాక స్వామి, అనిల్ కుమార్, వార్డు సభ్యులు కొలేపాక యాదగిరి, కొన్నే చంద్రయ్య, నిమ్మకంటి బాబిరాజు, బండి నాగరాజు, జహంగీర్, కళ్యాణి, శ్వేతా సునీత, వాణి, సంపత్ తదితరులు ఉన్నారు.

## కీటక శాస్త్రంలో గోల్డ్‌మెడల్ సాధించిన ఖానాపురం యువతి



ఖానాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన కట్ల సుదర్శన్‌రెడ్డి కృష్ణవేణిల కూతురు కట్ల సౌమ్య కీటకశాస్త్రంలో కనబర్చిన అత్యంత ప్రతిభకు గాను గోల్డ్‌మెడల్ సాధించింది. ఫిబ్రవరి 9న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ మూడవ సంవత్సరంలో ఎంఎస్సీ అగ్రికల్చర్ కీటక శాస్త్ర విభాగంలో అత్యంత ప్రతిభ చూపినందుకు యూనివర్సిటీ నుండి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తోటి స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సర్పంచ్



నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండలంలోని బొజ్జనాయక్ తండలో వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ భూక్య లలిత వీరు నాయక్ నూతన పాలకవర్గం, గ్రామ ప్రజల సమక్షంలో ఆదివారం ప్రారంభించారు. గ్రామ ప్రజల సౌకర్యం కొరకు గ్రామ పంచాయతీ ఫండ్ నుండి తీర్మానం చేసి 1. 90.000/ రూపాయలను ఖర్చు చేసి మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సునీత, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు అజ్మీర నారాయణ, భూక్య జగ్గు, భూక్య సారయ్య, భుక్య బద్రు, భూక్య కసన, భూక్య సక్రు, అజ్మీర శ్రీనివాస్, భూక్య వీరన్న (గోడి), అజ్మీర వీరన్న, అజ్మీర మేగు, అజ్మీర నందు, భుక్య రాజు, అజ్మీర మంగు, అజ్మీర బాలు, అజ్మీర తిరుపతి, అజ్మీర మంగు, భూక్య ప్రజా కుమార్, అజ్మీర నరేష్, డప్పు బద్రు, డప్పు కిషన్, బట్టు సౌమ్య, గ్రామ ప్రజలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



నర్మెట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

ఘనంగా సేవాలాల్ జయంతిని గిరిజనులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బోగు, బండార్ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సేవాలాల్ చేపట్టిన సంస్కరణలు ఆచరణీయమని చెడుఅవాలవాట్ల హింసకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో సమాజానికి మేలు చేయాలన్నారు. కార్యక్రమంలో బానోత్ లాలూ మహారాజ్, ధరావత్ రాజు, బానోత్ మంజుల, ధరావత్ వినోద్, ఇటపోయిన సురేష్, సరిత, రవి, కాల్ రామ్, కుమార్ సాయి, రాజు, బాలు, కృష్ణ, బిక్కు, తుకారం, చందర్, దశరథ్, కవిత, మల్లమ్మ, అమృత, విజయ, గంగమ్మ, శాంతి, చెందు, జయ, నందిని, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవలాల్ జయంతి వేడుకలు



తరిగొప్పుల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలను తరిగొప్పుల మండలపరిధిలోని తండాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు సభవత్ అల్పతి నాయక్, మాన్సింగ్ తండా గ్రామ సేన



అధ్యక్షుడు లకావత్ సురేష్ ఆధ్వర్యంలో తండాల మీదుగా వేడుక ర్యాలీ నిర్వహించి మండలకేంద్రంలో సేవాలాల్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆత్మ గౌరవానికి ప్రతీక సేవాలాల్ మహారాజ్ అని,ఆయన చూపిన మానవత్వం,సమానత్వ శాంతి మార్గం లో నడుస్తూ, ఆ మహనీయుడు భోదించిన జీవన విలువలను తప్పకుండా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో మాన్సింగ్ తండా, వివిధ గ్రామాల గిరిజన ప్రజలు, మహిళలు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల్లో ఓటమికి కారణం తానే అంటూ నాపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇస్లావత్ రాజు అన్నారు. ఆదివారం మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో 12వ వార్డులో ఇస్లావత్ రాజన్న భార్య ఎన్నికల్లో కౌన్సిలర్‌గా నిలబడింది. ఆమె ఓటమికి తానే కారణమంటూ నానా బూతులు మాట్లాడున్నాడని, అంతేకాకుండా నాపై అకారణంగా దాడి చేయడం జరిగిందన్నారు. రాజన్నతో పాటు అతని కుటుంబ సభ్యులు తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అంతేకాకుండా నాపై హత్యయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రెండు రోజులుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పోలీసులు చొరవ తీసుకొని దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు.




# కాళేశ్వరంలో భక్తులకు తాగునీటి సదుపాయాలు

**పలిమెల(కాళేశ్వరం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాళేశ్వరం దేవస్థానం ప్రాంతంలో భారీగా తరలివచ్చిన భక్తుల కోసవ త్రాగునీటి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం చేరుకున్న నేపథ్యంలో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖ అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు వచ్చారు.

**-త్రాగునీటి కేంద్రాల ఏర్పాటు..**

బస్టాండ్ ప్రాంతం, దేవస్థానం పరిసరాలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన ఘాట్, సరస్వతి ఘాట్ వంటి కీలక ప్రాంతాలలో మొత్తం 10 త్రాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో శుద్ధి చేసిన ఆర్ఓ త్రాగునీటిని నిరంతరం అందుబాటులో ఉంచి, భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా సేవలు పొందేలా చర్యలు తీసుకున్నారు.




**-ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ప్రయత్నాలు..**

గ్రామీణ జలసరఫరా శాఖ అధికారులు ముందస్తు అంచనాలతో అవసరమైన నీటి నిల్వలను సిద్ధం చేసి, నిరంతర పర్యవేక్షణలో సరఫరా కొనసాగించారు. ప్రత్యేకంగా డీఈ రమేష్, ఏఈ నరేష్ ఆధ్వర్యంలో సిబ్బంది నిత్యం పర్యటిస్తూ ప్రతి కేంద్రంలో సరిపడా త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఎక్కడైనా నీటి కొరత ఏర్పడకుండా ట్యాంకర్ల ద్వారా కూడా అదనపు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంచారు.

**-భక్తుల సంతృప్తి..**

వేడుకల సందర్భంగా భారీగా వచ్చిన భక్తులు ఈ త్రాగునీటి సదుపాయాలను వినియోగించుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సమయానికి త్రాగునీరు అందుబాటులో ఉంచినందుకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను భక్తులు కొనియాడారు. 'ఇంత పెద్ద స్థాయిలో వచ్చిన జనసందోహన్ని దృష్టిలో ఉంచుకుని చేసిన ఏర్పాట్లు అభినందనీయం' అని పలువురు భక్తులు పేర్కొన్నారు.

**-ఆదర్శప్రాయ ఏర్పాట్లు..**

మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం చేపట్టిన త్రాగునీటి ఏర్పాట్లు ఆదర్శప్రాయంగా నిలిచాయి. సంబంధిత శాఖల సమన్వయం, అధికారులు చూపిన కట్టుదిట్టమైన పర్యవేక్షణతో ఎటువంటి అవాంతరాలు లేకుండా వేడుకలు సాఫీగా జరిగాయి.

## సంత్ సేవాలాల్ జీవితం ఆదర్శప్రాయం

**-గిరిజన బాలుర గురుకుల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి**

**-గురుకులంలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు**

**కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్యలు మాట్లాడుతూ..1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజినాయక్ తండాలో భీమనాయక్-ధర్మినిబాయి దంపతులకు జన్మించిన ఆయన సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎదిగి, మనిషి మనీషిగా మారిన ఆదర్శ ప్రాయమని, విద్యార్థులు ఆయన జీవితాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. గెస్ట్/పార్ట్ టైమ్ యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భుక్య రాజు మాట్లాడుతూ..10 కోట్ల బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో బంజారా సమాజం నడుస్తోందని, విద్యార్థులు కూడా అలాగే చేయాలని సూచించారు. లిపిని (లిపి?) సృష్టించుకొని, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో ప్రత్యేక జీవన విధానాన్ని కొనసాగించి, ప్రకృత సమ్మతంగా జీవిస్తున్నామని వివరించారు. పండుగ వితరణ మహాశివరాత్రి సందర్భంగా స్వీట్ సేమియా, 5 రకాల పండ్లు (కందగడ్డ, సంత్ర, పుచ్చకాయ, అంగూర, అరటిపండు) విద్యార్థులకు ప్రిన్సిపల్, వార్డెన్‌లు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, నాగమణి, బీసుల పద్మ, భూక్యరాజు, వెంకట్రామిరెడ్డి, జక్కు వంశీకృష్ణ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పీడీ, పీటీ, కోచ్ బృందం, బోధనేతర సిబ్బంది పెండ్యాల సత్యనారాయణ, హాట్కర్ రాజు, బీసుల శ్రీనివాస్, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 అధ్యక్షుడిగా బండి రాజు

**చిట్యాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



చిట్యాల సిసిపిఎల్ క్రికెట్ సీజన్ 4 అధ్యక్షునిగా బండి రాజు ను కమిటి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మాటూరి లవన్ బాబు , కోశాధికారిగా వేల్పుల రాజు కుమార్, ఉపదక్షులుగా కంచం అంజిత్, గడ్డం సాయి నితిన్, సోషల్ మీడియా ఇంచార్జి గా గుండా వెంకటేష్ , ప్రచార కార్యదర్శులుగా మాటూరి కుషన్ బాబు, సరిగొమ్ముల అజయ్, బుర్ర రాహుల్, కమిటీ సభ్యులుగా బన్నీ, విన్ను, మిన్ను తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు బండి రాజు తెలిపారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త:**




మండలంలోని పిడిసిల్ల, పర్లపల్లి, పోతుగల్లు, మొగుళ్లపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తుల రాకతో ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు జాగారం, ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో శివపార్వతుల కళ్యాణాన్ని ఆల యాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొగుళ్లపల్లి, పిడిసిల్ల, పర్లపల్లి గ్రామాల్లో జరిగిన శివపా ర్వతుల కళ్యాణంలో అయా గ్రామాల సర్పంచ్లు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

**టేకుమట్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన మారం కిరణ్ గడ్డివామ్ ప్రమాదవశాత్తు ఆదివారం దగ్ధమైనది. రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన మారం కిరణ్ అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుండి డైరీ ఫామ్ నడిపిస్తున్నారు. గేదెల మేత కోసం నిల్వ ఉంచిన1000 వరి గడ్డి కట్టలు. ప్రమాదవశాత్తు అంటుకొని మంటలు వేగాయి. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వంగ మమత శ్రీధర్, గ్రామస్తులు వంగ ప్రభాకర్, పసరగొండ లక్ష్మణ్, తుమ్మేటి సురేందర్ రెడ్డి, పసరగొండ సువర్ణ సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఏలాంటి ఫలితం కలగలేదు. కాగా గ్రామస్తులు స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ కి తెలుపగా. ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేసి, ఫైర్ ఇంజన్ తెప్పించి మంటలు అర్పించారు. పూర్తిగా 1000 గడ్డి కట్టలు నీలమట్టమయ్యాయి. సుమారు వాటి విలువ ఒక కట్టకు 100 రూపాయల చొప్పున 1000 కట్టలకు లక్ష రూపాయలు నష్టం జరిగినట్లు. స్థానిక సర్పంచ్ వంగ మమత శ్రీధర్ తెలిపారు. అనంతరం సర్పంచ్ మారం కిరణ్ ను గోదార్చి. ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.



# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

**పలిమెల(కాళేశ్వరం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ పరిసరాలు, ప్రధాన ఘాట్, సరస్వతి ఘాట్, బస్టాండ్ ప్రాంతం, దేవస్థానం ఆవరణం మరియు పార్కింగ్ స్థలాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు నిర్వహించారు.

**-సిబ్బంది విభజన మరియు పర్యవేక్షణ..**

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలే చేయడానికి శానిటేషన్ సిబ్బందిని రెండు షిఫ్ట్‌లు మరియు రెండు సెక్టర్‌లుగా విభజించారు. ప్రతి షిఫ్ట్‌కు 60 మంది శానిటేషన్ కార్మికులు, 25 మంది గ్రామ పంచాయతీ ఎంపిడబ్ల్యు వర్కర్‌లు విధులు నిర్వహించారు. మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఇద్దరు సెక్టోరియల్ అధికారులు(మండల పంచాయతీ అధికారులు) మరియు 14 మంది సూపర్‌వైజర్‌లు (పంచాయతీ కార్యదర్శులు) నియమితులై పర్యవేక్షించారు.

**-ప్రధాన చర్యలు...**

ప్రధానంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే ప్రధాన ఘాట్ మరియు సరస్వతి ఘాట్ ప్రాంతాల్లో నిరంతర శుభ్రత చర్యలు చేపట్టారు. చెత్త సేకరణ, డ్రైనేజ్ పరిశుభ్రత, త్రాగునీటి



సౌకర్యాలు, తాత్కాలిక మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. బస్టాండ్ మరియు పార్కింగ్ ప్రాంతాల్లో కూడా శుభ్రతను కాపాడేందుకు ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

**-అధికారుల పక్యవేక్షణ..**

ఈ కార్యక్రమాన్ని కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో డిఎల్‌పిఓ ఎం.మల్లిఖార్జున్ రెడ్డి, ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీఓ భవాని, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహించారు. అధికారులు ప్రత్యక్షంగా పర్యటిస్తూ సిబ్బందికి సూచనలు అందించి పనులను వేగంతం చేశారు.

**-అదనపు సౌకర్యాలు..**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చెత్త బుట్టలు అదనంగా ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి గంటకూ ట్రాకట్‌లతో చెత్త తొలగింపు చర్యలు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. ప్రధాన రహదారుల వెంట దుమ్ము లేకుండా నీటిని ట్యాంకర్లతో తడుపుతూ లైనింగ్ ఏర్పాటు చేశారు. గ్రామంలోని వీధులలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

**-భక్తుల అభినందనలు...**

భక్తులు కూడా స్వచ్ఛత పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మహ శివరాత్రి వేడుకలు ప్రశాంతంగా, పరిశుభ్రంగా నిర్వహించడంలో గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆదర్శంగా నిలిచారని భక్తులు అభినందించారు. ఈవిధంగా ముందస్తు ప్రణాళికతో చేపట్టిన శానిటేషన్ చర్యలు భక్తులు సౌకరవ్యంతమైన వాతావరణాన్ని కల్పించాయి.



# నర్సంపేట మున్సిపల్ చైర్మన్‌గా లక్ష్మీరామానంద్..?

**-నేడు చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక**

**నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ తరుపున చైర్మన్ పదవి పెండెం లక్ష్మీరామానంద్‌ను వరించనుంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటిగా బలమైన అభ్యర్థులను భరిలో దింపాయి. .30 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 21 వార్డులను గెలుచుకొని విజయకేతనం ఎగరవేసింది. కాగా మొదటి నుంచి చైర్మన్ పదవి పెండెం లక్ష్మీరామానంద్‌కే వరిస్తుందనే ఊహాగానాలు వినపడ్డాయి. చైర్మన్ పదవిని బీసీ మహిళకు కేటాయించగా లక్ష్మీరామానంద్ 25వ వార్డు కౌన్సిలర్‌గా బరిలో నిలిచి గెలుపొందారు. పెండెం లక్ష్మీ గతంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్‌గా పదవి నిర్వహించారు. ఐదేండ్ల అనుభవం ఉన్న లక్ష్మి చైర్మన్ పదవి నిర్వర్తించడంలో సమర్థురాలే అని చెప్పవచ్చు. విద్యావంతురాలైన లక్ష్మి అన్ని సమస్యలపై అవగాహన కలిగి ఉంది. ఇదిలా ఉంటే లక్ష్మిభర్త రామానంద్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వీరాభిమానిగా ఉంటూ పనిచేస్తున్నాడు. స్వర్గీయ పెండెం కట్టయ్య నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కురువృద్ధినిగా పేరుపొందారు. పెండెం కట్టయ్య మనుమడే పెండెం రామానంద్ తాత రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న




రామానంద్ కాంగ్రెస్ పార్టీలోనే ఓనమాలు నేర్చుకున్నాడు. తాత కట్టయ్య పెండెం రామానంద్‌లు రాజకీయాలలోనే రాటుతేలారు కాబట్టి వారి ఆశయాలను కొనసాగించాలనే లక్ష్యంతో రామానంద్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పదవి చేపట్టగా ఆయన క్రమశిక్షణను గుర్తించిన దొంతి మాధవరెడ్డి పిసిసి సభ్యునిగా అవకాశం కల్పించారు. పట్టణంలో పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేసిన రామానంద్ మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్‌గా బరిలో నిలువాలని ఆశించినప్పటికి రిజర్వేషన్ అనుకూలించక పోవడంతో తన భార్యను రెండవ సారి బరిలో నిలిపి కౌన్సిలర్‌గా గెలిచారు. గడిచిన ఐదేండ్లు తన వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన లక్ష్మీరామానంద్ ఇటీవల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో తన వార్డులో అన్ని విధులను సీసీ రోడ్లుగా మార్చి నీటి సమస్యను తీర్చడం కోసం బోర్లు వేయించారు. వార్డు సభ్యులతో పాటు పట్టణ ప్రజలు ఈ సారి అభివృద్ధికే పట్టం కట్టారు. ఈ నెల 13న వెలువడిన ఫలితాలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ వార్డు సభ్యులు, రెండు రోజులు క్యాంపుకు పోయి నేడు నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి చైర్మన్ పదవిని ఎన్నుకునే అవకాశం ఉంది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సైతం ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మీరామానంద్ మున్సిపల్ చైర్మన్ అని పలుమార్లు ప్రకటించడంతో ఎట్టకేలకు చైర్మన్ పదవి లక్ష్మీరామానంద్‌ను వరించనుంది.

**వైస్‌చైర్మన్‌గా గందం నరేందర్..?**

నేడు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించనుండగా వైస్ చైర్మన్‌గా ఏడవ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన గందం నరేందర్‌ను నియమించనున్నట్లుగా పలువురు చర్చించుకుంటున్నారు. ద్వారకపేట గ్రామానికి చెందిన గందం నరేందర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టిత కోసం కృషి చేశారు. గతంలో నరేందర్ తల్లి మున్సిపల్ కౌన్సిలర్‌గా పదవి నిర్వహించారు. ఈ సారి రిజర్వేషన్ రావడంతో నరేందర్ కౌన్సిలర్‌గా గెలుపొందారు. 30 వార్డులలో కాంగ్రెస్ పార్టీకి 21 వార్డులు రాగా గెలుపొందిన వారిలో గందం నరేందర్ అత్యధిక మెజార్టీతో గెలిచారు. ఆయన తన ప్రత్యర్థిపై సుమారు 690 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చైర్మన్ పదవి బీసీ మహిళా అయినందున వైస్ చైర్మన్ పదవి పురుషులకే ఇస్తారనే ప్రచారం జరగడంతో ఈ పదవి గందం నరేందర్‌ను వరించనున్నట్లు తెలిసింది.

# నాడు ఎంపీటీసీ నేడు మున్సిపల్ కౌన్సిలర్‌గా

**-చీకటి స్వరూప ఓదేలు**

**జైత్రయాత్ర**

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

గ్రామస్తులు కార్యకర్తల సహకారం భర్త ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె నాడు ఎంపీటీసీగా నుండి నేడు మున్సిపల్ కౌన్సిలర్‌గా అంచలంచలుగా ఎదిగి తమ జయతియాత్రను కోనసాగిస్తూ ఆదర్శంగా లేస్తున్న సంఘటన స్థానిక మగ్దూంపురంలో నెలకొంది.

**-నాడు ఎంపీటీసీగా గెలుపొంది...**

ప్రస్తుతం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మొగ్దుపురం గ్రామం గతంలో చెన్నారావుపేట మండలంలో ఉండేటిది అనంతరం జరిగిన మండలాల పునర్విభజనలో గ్రామం నర్సంపేట మండలంలో విలీనమైంది.



కాగా 2019లో జరిగిన ఎన్నికల్లో చీకటి స్వరూప ఓదెలు కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచి ఎంపీటీసీగా గెలుపొందారు. ఎంపీపీ అభ్యర్థిని అయినప్పటికీ నాడు జరిగిన రాజకీయ ఎత్తుగడలో అవకాశాన్ని కోల్పోయారు. అయినప్పటికీ ప్రతిపక్షంలోనే ఉంటూ పార్టీని నమ్ముకుని గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. నేడు మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయంకాగా మగ్దూపురం మున్నిపాలిటీలో విలీనం కావడంతో 11వవార్డు స్థానం మహిళకు రిజర్వ్ అయింది స్థానం ఇదే అవకాశంతో చీకటి స్వరూప ఓదేలు కాంగ్రెస్ నుండి బరిలో నిలిచి అధిక మెజార్టీతో కౌన్సిలర్గా గెలుపొందారు.

**-ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధే లక్ష్యం...**

కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడినడ సహకారంతో అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని నూతన మున్సిపల్ కౌన్సిలర్ చీకటి స్వరూప ఓదేలు ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా భావిస్తున్నామన్నారు. సమస్యలను పరిష్కరిస్తూ మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో తమ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**ఆలయాల్లో మార్మోగిన శివనామస్మరణ**

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

**పరకాల ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త )**

మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం నుంచే ఆలయాలకు పెద్దఎత్తున తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాసదీక్షలు చేపట్టి సాయంత్రం పండ్లు, ఫలాలతో దీక్షలు విరమించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని అదివారం పరకాల డివిజన్ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా



శివాలయాల్లో అభిషేకాలు, పంచామృతాభిషేకాలు చేశారు. ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులు సాయంత్రం ఆలయాలకు వెళ్లి తులసి, మారేడు పత్రాలతో శివుడికి అభిషేకాలు, క్షీరాభిషేకాలు నిర్వహించి ఉపవాస దీక్షలను విరమించారు. రాత్రి జాగరణ చేస్తూ శివనామ స్మరణలో గడిపారు. వైభవంగా శివ కల్యాణం... మహా శివరాత్రి సందర్భంగా పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం అదివారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా.. వేద పండితుల మంతోచ్ఛారణల మధ్య నిర్వహించిన స్వామివారి కల్యాణాన్ని వేలాది మంది భక్తులు తిలకించి తన్మయత్వం పొందారు. జాగారంతో నిత్యం శివనామ స్మరణ చేస్తూ కల్యాణ తంతును కనులారా వీక్షించారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**నెక్కొండ,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. ఆలయంలో కొలువుదీరిన బ్రహ్మసూత్ర సహిత సద్యోజాత ముఖ శివుడికి వేకువజామునుంచే రుద్రాభిషేకాలు జరిపారు. భక్తులు పంచామృతాలతో పరమశివుడిని యథాశక్తిగా అభిషేకించారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి రుద్ర నమక చమకములతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజామున నిర్వహించిన అభిషేకాల్లో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు గుంటుపల్లి ప్రభాకర్ రావు,కొత్తకొండ గణేష్ , రాపాక అనిల్ ఈదునూరి హైమావతి శ్రీనివాస్, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి, అనుముల గోపాలకృష్ణమూర్తి శర్మ, వరప్రసాద్ శర్మ, డింగరి శేష భవన్ కుమార్, ఉత్సవ విగ్రహ దాతలు నంగునూరు శ్రీనివాస్ సావిత్రి, శ్రీరామలింగేశ్వర సేవా సమితి ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. శివ కళ్యాణానికి పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించి కళ్యాణ క్రతువుకు ముస్తాబు చేశారు.

## నెక్కొండలో సంత్‌సేవాల్ జయంతి వేడుకలు



**నెక్కొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణ కేంద్రంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం బంజారాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్నారు. నెక్కొండ మండల మాజీ ఎంపీపీ తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ నెంబర్ గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సంఘ సేవకులు బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ అని సేవాలాల్ జయంతి సందర్భంగా ఆ మహిమాన్వితుడిని స్మరిస్తూ సాత్ భవాని అమ్మవార్ల కరుణాకటాక్షాలు అందరి పైన ఉండాలని ఆకాంక్షిస్తూ బంజారా సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, రామాలయం కమిటీ మాజీ చైర్మన్ గన్ను కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కౌకొండలో శివరాత్రి వేడుకలు

**నడికూడ,ఫిబ్రవరి 15(ప్రభత వార్త)**

మండల పరిధిలోని కౌకొండ గ్రామంలోనిఅతిపురాతన శివాలయంతో పాటు మండలంలోని కంటత్మకూర్,నార్లాపూర్,వరికోల్,చర్లపల్లి, రాయపర్తి, పులిగిల్ల, చౌట్పర్తి,గ్రామాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకొని వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలో వెయ్యేళ్ల చరిత్ర కలిగిన అతిపురాతన శివాలయంలో ఆలయకమిటీ చైర్మన్లు గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రముఖ వేదపండితులు మంత్రాల మధ్య ఉదయం నుండి రాత్రి వరకు వేడుకలు ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు వందల సంఖ్యలో జంటలు మహారుద్రాభిషేకంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అర్థరాత్రి లింగోద్భవం సమయంలో భక్తులు మారేడుదళాలను శివలింగంపై పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు నృత్యప్రదర్శన అందరినీఅలరించాయి.శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ ఆయా చోట్ల సర్పంచ్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఐక్యత, స్నేహభావం పెరుగుతాయి

బాదం ప్రవీణ్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు.
జవహర్ నగర్‌లో వాలీబాల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన బాదం ప్రవీణ్.
డ్రగ్స్,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతకు హితవు.







**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జవహర్ నగర్ వాలీబాల్ ప్రీమియర్ లీగ్ సీజన్-1 పోటీలు ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్ ప్రీమియర్ లీగ్ సీజన్1 పోటీలను ప్రారంభించారు.ముందుగా క్రీడాకారులతో పరిచయం చేసుకున్న బాదం ప్రవీణ్ మైదానంలోకి దిగి కొద్దిసేపు వారితో కలిసి ఆడి క్రీడాకారుల్లో జోష్ నింపారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మనుషులను దగ్గర చేస్తాయని, గ్రామాల్లో ఐక్యతను బలోపేతం చేస్తాయని చెప్పారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారానే వస్తాయని పేర్కొన్నారు.మహాశివరాత్రి సందర్భంగా యువతను ఒక వేదికపైకి తీసుకువచ్చి పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. గెలుపోటములు సహజమని, ఓటమిని కూడా ధైర్యంగా స్వీకరించే మనస్తత్వం పెంపొందించుకోవాలని సూచించారు. యువత సమయాన్ని వృథా చేసుకోకుండా క్రీడల వైపు మళ్లాలని,డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలు జీవితాలను నాశనం చేస్తాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి కుటుంబానికి, గ్రామానికి గౌరవం తీసుకురావాలని పిలుపునిచ్చారు.మైదానం యువతను తీర్చిదిద్దు తుందని.. మత్తు పదార్థాలు భవిష్యత్తును చెడగొడతాయన్నారు. కష్టపడి సాధన చేస్తే గ్రామీణ యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు బాదం ప్రవీణ్‌కు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వాలీబాల్ చీఫ్ ఆర్గనైజర్ కిరణ్, హతీష్, మనోజ్, భాస్కర్, రవికుమార్, కార్తీక్ తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లతో పాటు ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## ములుగులో ఆధ్యాత్మిక శోభ

**మంత్రి సీతక్క చేతుల మీదుగా శివపార్వతుల కళ్యాణం**



**ములుగు ప్రభాత వార్త,** జిల్లా కేంద్రంలోని ప్రముఖ శివాలయంలో ఘనంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తిరసపూర్ణ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల వేదమంత్రాల మధ్య స్వామివారికి పూజలు సమర్పించి, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.మంత్రి రాకతో ఆలయ ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. స్థానిక ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో చేరుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. భక్తులతో మంత్రి ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి సానుకూల దిశానిర్దేశం చేస్తాయని, ఇలాంటి ఉత్సవాలు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమం అనంతరం అన్నదాన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. శివనామస్మరణలతో, మంగళవాయిద్యాలతో ఆలయ పరిసరాలు మార్మోగి భక్తి భావనను మరింత పెంచాయి.

## ఘనంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



ఆదివారం ఎల్. హెచ్. పి. ఎస్. బంజారా రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ భూక్య సుమలత సక్రు నాయక్ ఇంటి వద్ద బంజారా కులపెద్దలతో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టేస్జిల్లా అధ్యక్షులు భుక్య సక్రు నాయక్ మాట్లాడుతూ, ఆదర్శ ప్రాయుడు సేవాలాల్ మహారాజ్...అతను చేసిన సేవా మార్గంలో నడవాలి అన్నారు... సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలి అన్నారు... బంజారా సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించి నీతి నిజాయితీ గా ఉండాలని అన్నారు.అనంతరం ఎల్ హెచ్ పి ఎస్ మండల్ అధ్యక్షుడు లకవత్ నర్సింహా నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ జయంతి కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డబ్బులు ఒక్క జిల్లా కేంద్రంలో లోనే పరిమితం కాకుండా మండలాలుగా విభజించి ఇవ్వాలన్నారు... ప్రతి బంజారా తండాల్లో సేవాలాల్ జయంతి జరుపుకోవాలన్నారు... ఈ కార్యక్రమంలో పసర సర్పంచ్ భూక్య సుమలత, గోవిందరావు పేట సర్పంచ్ జోగా నాయక్,బధ్రమ్మ, పిరమ్మ.. మున్నా నాయక్, రఘు రామ్ నాయక్, దేవా నాయక్, బాబు రావు నాయక్ , రవి నాయక్, శెట్యా నాయక్, హంజీ నాయక్, బిక్యా నాయక్, ఉమేష్ నాయక్, శివరాం నాయక్, లక్కు నాయక్,హచ్చి, కైక, కౌశల్య, బిచిని,కవిత, మొదలగు వారు పాల్గొన్నారు

## భక్తి పారవశ్యంలో భక్తులు. మారు మోగిన శివనామ స్మరణ.

**మంగపేట ఫిబ్రవరి15, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వాహించారు. మంగపేట మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖర స్వామి ఆలయంలో ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. మల్లూరు శంభు లింగేశ్వర స్వామి, రాజుపేట కొండ లింగేశ్వర స్వామి ఆలయాలల్లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలు శివ నామ స్మరణతో మారు మోగాయి. తెల్లవారుజాము నుంచే ఆయా గ్రామాల్లోని భక్తులు పవిత్ర గోదావరి నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి గోదావరి జలాలతో ఆలయాలను చేరుకుని శివలింగాలకు అభిషేకం చేశారు. శివనామ స్మరణ చేస్తుండడంతో ఆలయాల్లో శివనామ స్మరణ మారుమోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తుల, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉమా చంద్రశేఖర ఆలయంలో రాత్రి శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వాహించారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. భక్తుల జాగరణ కోసం ఆలయ కమిటీ లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## విద్య పరిరక్షణ కమిటీ ములుగు జిల్లా సమావేశం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలం చల్వాయి జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ములుగు జిల్లా సమావేశం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజ్ అధ్యక్షతన తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ జేఏసీ ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ పాల్గొన్నారు.అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మేధావులను వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ, వాస్తవం చెప్పాలంటే విద్య కాషాయ కరణ ప్రైవేటీకరణ అయింది అని ముంజల అన్నారు.విద్యారంగంలో శాస్త్రీయ దృక్పథం శాస్త్రీయ విద్యా విధానం అమలు కావడం లేదని మూఢ నమ్మకాలు పాఠ్యాంశంలో చేర్పిస్తున్నారని ఇదంతా చాలా బాధాకరమైన విషయమని అన్నారు.అందుకే మేధావులు వివిధ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు రాష్ట్ర నాయకత్వం తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్య రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉద్యమకారులపై మేధావుల పై ఉన్నదని ముంజాల బిక్షపతి గౌడ్ సామాజిక ఉద్యమకారుడు ఈరోజు జరిగిన మేధావుల సమావేశంలో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఆధ్వర్యంలో ఉచితంగా పండ్లు కందములు పంపిణీ



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని రామప్ప దేవస్థానం ఆధ్వర్యంలో జాగరణ భక్తులకు అరటిపండ్లు, కందములు, ఉచితంగా పంపిణీ చేశారు. మహాశివరాత్రి రోజున భక్తులు నిష్టతో పూజలు చేసి ఉపవాసంతో పాటు జాగరణ చేస్తుంటారని అటువంటి భక్తులకు ప్రతి సంవత్సరం పండ్లు, కందములు, ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని దేవదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామప్ప దేవాలయం కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య, ఈవో బిల్లా శ్రీనివాస్, కమిటీ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో స్టాల్ ప్రారంభం జిల్లా టూరిజం అధికారి శివాజీ ఆదేశాల ప్రకారం రామప్ప దేవాలయం ప్రాగణంలో పర్యాటక సమాచార కేంద్రం స్టాల్ ఏర్పాటు చేశారు. రాష్ట్రం లో ఉన్న పర్యాటక ప్రదేశాలకు సంబంధించిన బ్రోచర్స్ ను పర్యాటకులకు అందించారు. టూరిజం గైడ్స్ వెంకటేష్, విజయ్,అటెండెంట్ శరత్, టూరిస్టు పోలీసులు అరుణ్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలిశెట్టిపెల్లి బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు

### పర్యవేక్షించిన ఎన్ఐటి బృందం

### మంత్రి సీతక్క కృషితో గ్రామస్తుల కల నెరవేర నుంది

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు





**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 15:** ఏ టూర్ నాగారం మండలం లోని ఎలి శెట్టి పల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కృషితో 21 కోట్ల రూపాయల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించ డంతో ఎలిశెట్టి పల్లి గ్రామ ప్రజల ఎన్నో ఏండ్ల కల సాకారం కానున్నది. బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని ఆదివారం నిట్ బృందం శంకర్ ఆధ్వర్యంలో ఇంజ నీరింగ్ అధికారులు పర్యవేక్షించారు. వర్షాకాలం వచ్చిందంటే ఎలిశెట్టిపెల్లి గ్రామస్తులకు రాకపోకలు నిలిచి పోవడం, ఎన్నో ప్రమాదాలు జరగడం, ప్రజలు బయట ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి నెల కోవడంతో ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా పరోక్షంగా తెలుసుకున్న మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్క ఆదివాసి బిడ్డగా ఆదివాసుల కష్టాల లలో పాలు పంచుకుంటుందని త్వరలోనే తమ కష్టాలు తీరుతాయని ఆనందం వ్యక్తం చేశారు చేశారు . ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు, డి ఈ నరేష్, ఏఈ నిహిత్ , కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, సర్పంచులు పలక చిన్నన్న, అట్టం రాంబాబు, దేవులపల్లి విజయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మాజీ సర్పంచ్ చింత సుమలత రమేష్,సోషల్ మీడియా సోదారి హరీష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుదురుపాక శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కర్నే సత్యం, వాసం రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పడిదాల సారయ్య,చెన్నేం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఆలయం

### శివనామ స్మరణతో మారు మోగిన ఆలయం

### పోటెత్తిన భక్తజనం





**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 15:** మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు రాజకుమార్ ఆధ్వర్యంలో గణపతి పూజ, రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11:30 నిమిషాలకు భక్తజన సమూహం నడుమ మంగళ వాయిద్యాలతో సమీపంలోని జంపన్న వాగు నుండి జలాల ను తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. రాత్రి 11:45 నిమిషాలకు వేదమంత్రోత్స రణ లనడుమ పండితులు సిద్ధాంతి బృందం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా భక్తజనం కల్యాణాన్ని తిలకించి తన్మయత్వం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్ కమిటీ సభ్యులు ఇ రుస వడ్ల కిరణ్, వలస తిరుపతి, రామ్ లాల్, మరియు మాజీ ఉప సర్పంచ్ కర్ల అరుణ, కట్కూరి రాధిక పాలకుర్తి పాపన్న, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## గ్రామీణ ప్రాంతంలోని క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాల్సిన అవసరం ఉంది

### జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్





**నల్గొండ. ప్రభాతవార్త ఫిబ్రవరి. 15** ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభను గుర్తించి మండల , జిల్లా , రాష్ట్ర స్థాయి నుంచి ఇంటర్నేషనల్ స్థాయి వరకు తీసు కెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వేదికలేమి కారణంగా క్రీడాకారులు ముందుకు రాలేక పోతున్నారని, సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఆ ప్రతిభకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జిల్లా పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చు. ప్రభుత్వం క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు,శిక్షణ, ప్రోత్సాహకాలు అందించేందుకు కట్టుబడి ఉంది. ఈ క్రీడా పోటీల ద్వారా యువతలో జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందుతాయని కలెక్టర్ వివరించారు.విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి మరింత ఉన్నత స్థాయికి చేరాలని. నల్గొండ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మెడల్ తీసుకురావాలని ఆకాంక్షించారు. వివిధ కోచ్ లు సెక్రటరీలతో మాట్లాడిన కలెక్టర్ విద్యార్థులకు మెరుగైన క్రీడశిక్షణ కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. సీఎం క్రీడా కప్ పోటీలలో భాగంగా హాకీ ,బేస్ బాల్, తైక్వాండో, సైకిలింగ్ ,క్యారం, షూటింగ్ ,సీలింగ్, రోయింగ్, సెన్సింగ్ వంటి పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, క్రీడల కోచ్ లు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

### బోడ ముత్తయ్య-గౌరమ్మ జ్ఞాపకార్థం ఘనంగా క్రికెట్ టోర్నమెంట్



**మంగపేట ఫిబ్రవరి15, ప్రభాతవార్త.** బోడ ముత్తయ్య, గౌరమ్మ జ్ఞాపకార్థం తిమ్మంపేట గ్రామంలో మనుమడ్లు బోడ శివయ్య, సందీప్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు, ఐఎన్టీయుసీ మండల అధ్యక్షుడు పుల్లూరి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య , మండల నాయకులు మైప లాలయ్య, బసారికారి హరికృష్ణ, చిన్నపెల్లి నరసింహారావు, బసారికారి నాగార్జున్, దుర్గం శివప్రసాద్, బోడ రామచంద్రం, లొంక రాజు, బొంబోతుల మురళి, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బహుమతుల వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి బహుమతి రూపాయలు 5,000, తిమ్మంపేట జట్టు, రెండవ బహుమతి రూపాయలు 2,000 చెరుపల్లి జట్టు. బెస్ట్ పెర్ఫార్మెన్స్ రూపాయలు500, పెద్దారపు గణేశ్ ఈబహుమతులను బోడ ముత్తయ్య, గౌరమ్మ జ్ఞాపకార్థం వారి మనుమడ్లు బోడ శివయ్య, సందీప్ అందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, నిరుత్సాహపడకూడదని, క్రీడలు మానసిక ఉల్లాసం మరియు స్నేహభావాన్ని పెంపొందించేందుకు ముఖ్యమైన వేదికలని తెలియజేశారు. ఈ టోర్నమెంట్ గ్రామంలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ యువతకు ప్రేరణగా నిలిచింది.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల ద్వారా నాణ్యమైనవి

### పృశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.జీ.వి రమేష్

**నల్గొండ ఫిబ్రవరి 15, ప్రభాత వార్త:** మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల నల్గొండ పాఠశాల వార్షికోత్సవం జరిగింది. దీనికి అతిథులుగా హాజరైన పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి వి రమేష్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ విద్యా సంస్థల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధిస్తున్నట్టు తెలియ జేశారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని వారి లక్ష్యాన్ని సాధించుకోవాల్సిందిగా కోరారు. గొప్ప వ్యక్తుల ఉదాహరణలు చెబుతూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులను తమ ప్రసంగం ద్వారా తెలియజేశారు. బీసీ గురుకులాల క్రీడలలో మంచి ప్రగతి సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి నులను ప్రశంసించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. సంధ్య పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను నివేదించారు. ఈ సంవత్సర కాలంలో జరిగిన వివిధ కార్యక్రమాలను తమ ఉపన్యాసంలో తెలియ జేశారు. పాఠశాలలో విద్యార్థినులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీ చూప రులను అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ కూడా సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఏజీఓ వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ సంధ్య, ఎంఈఓ అరుంధతి, పీఓ శివాజీ రాజ్, డా. ఇక్తియర్, మరియు కత్తుల శంకర్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబల వివాహ మహోత్సవం

**నడికూడ,ఫిబ్రవరి15(ప్రభత వార్త):**

శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ ల కళ్యాణ మహోత్సవం ఆదివారం నడికూడ మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం వద్ద వేద పండితులు కడివెండి ప్రశాంతాచార్యులు, బండ్లోజు రమేషాచార్యులు వేద మంత్రోచ్ఛరాల నడుమ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం కనుల విందుగా వైభవంగా జరిగింది. విశ్వావసు నామ సంవత్సర మాఘశుద్ధ త్రయోదశి, ఉత్త రాషాడ నక్షత్ర యుక్త, అభిజిత్ లగ్న ముహూర్తాన వివాహం జరిపించినట్లు పండితులు తెలిపారు. ముందుగా ఎదు ర్కొల్లు, గణపతి పూజ, పుణ్యా వచనం, అఖండ దీపారాధన, మహా సంకల్పం, మాంగల్య ధారణ, అంకురా రోపణం, అక్షి త రోపణం, మహా శీర్వాచనం, తద నంతరం తీర్థ ప్రసాద వితరణ గావించ బడింది. మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజుచారి ల చేతుల మీదుగా అమ్మవారికి, స్వామి వారికి నూతన వస్త్ర అలంకరణ, వివాహము జరిపించడం జరిగింది. అనంతరం స్వామివారిని రథం పై గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగించా రు. మహిళలు మంగళ హారతులతో పాలకాయలు సమర్పించి, స్వామి వారి ని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అలాగే మహా శివరాత్రి రోజునే బ్రహ్మం గారి కళ్యాణం రావడంతో హరి, శివ నామస్మరణతో ఆలయాలు కళకళలాడా యి. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథు లుగా సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు, మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ళపెల్లి యుగంధర్ లు హాజరయ్యారు. కుల సంఘం నాయకులు.. గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, సంఘ సభ్యులు కడివెండి రంగయ్య చారి, కృష్ణమూర్తి చారి, బిక్షపతి చారి, సత్యం చారి, శ్రీనివాస చారి, వెంకటేష్ చారి, రాజు చారి, కృష్ణాది సాంబయ్య చారి, రమేష్ చారి, ఎలకంటి ప్రభాకర్ చారి, రమేష్ చారి, అ ఖిల్ చారి, కనుగు ల రవీందర్ చారి, బండ్ల రమణా చారి లు పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివార్ల వివాహ వేడుకను కనులారా వీక్షి ంచారు.

## భోళా శంకరుడి అనుగ్రహ అందరిపై ఉండాలి

**ఫిబ్రవరి 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి పలు దేవాలయాలను సందర్శించారు. ముందుగా హన్మకొండలో గల ప్రసిద్ద శైవ క్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు,ఆలయంలో స్వామివారికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యకపూజలు నిర్వహించారు, అనంతరం వేయిస్తంభాల ఆలయంలో నిర్వహించిన ఏర్పాట్లను పరిశీలించారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఆలయ సిబ్బందికి సూచించారు.అ తరువాత హన్మకొండలోని పదవ డివిజన్లో గల శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకుని పండితుల వేద మంత్రోచ్చారణల నడుమ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. అక్కడ భక్తులకొరకు చేసిన ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.అనంతరం పద్మక్షమ్మ ఆలయానికి వెళ్లి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అ భోళా శంకరుడి అనుగ్రహం అందరిపై ఉండాలని ఈ మహా శివరాత్రి సందర్భంగా ప్రజలందికి ఆరోగ్యం అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు, ఆ తరువాత ఈ రోజు



మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గంలోని వేయిస్తంభాల దేవాలయం మరియు సిద్దేశ్వర స్వామి ఆలయనికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని భక్తులందరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని అన్నారు, భక్తులు అత్యవసరా సమయాల్లో ఉపయోగపడేవిధంగా వైద్య శిబిరాలను కూడ ఏర్పాటు చేశామన్నారు, ఇతరుల ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ల ద్వారా అందరూ స్వామి వారిని దర్శించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె అల్లుడు డా. శ్రీ గోదా, విష్ణు వర్ధన్ రెడ్డి గార్లు మరియు ఆలయాల అధికారులు ప్రధాన అర్చకులు మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సిబిసిఐ ఎస్సీ-బిసి కమిషన్ చైర్మన్‌గా బిషప్ జయరావు పొలిమే

**ధర్మసాగర్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)**

:భారతదేశ కతోలిక పీఠాధిపతుల సమాఖ్య (సీబీసీఐ) ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ వస్తున్న ఎస్సీ-ఎస్టీ కమిషన్ జాతీయ చైర్మన్‌గా బిషప్ జయ రావు పొలిమేర ఎన్నిక కావడం హర్షణీయమని స్థానికులు పేర్కొన్నారు. వరంగల్‌కు పట్టణానికి చెందిన ధర్మసాగర్ ముద్దుబిడ్డ, ప్రస్తుతం ఏలూరు పీఠాధిపతిగా సేవలందిస్తున్న ఆయనను ఈ కీలక



బాధ్యతలకు ఎన్నుకోవడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ పునీత అంతోని వారి దేవాలయంలో విచారణ గురువులు ఫాదర్ జోజిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గురువులు, మతవాసులు, సంఘ పెద్దలు, సంఘస్తులు కలిసి బిషప్ జయరావు పొలిమేరను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పేదల పట్ల ఆయనకు ఉన్న సేవాభావం, వినయం దేశవ్యాప్తంగా మరింత విస్తరించాలని ఆకాంక్షి ంచారు.అదేవిధంగా హైదరాబాద్ అతిమేత్రసనానికి చెందిన పూల అంతోని భారతదేశ పీఠాధిపతుల సమాఖ్య సారథిగా ఎన్నుకోవడం పట్ల కూడా ఆనందం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.తనను సన్మానించిన అందరికీ బిషప్ జయరావు పొలిమేర దైవార్చన నిర్వహించి దైవదీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో గురువులు, మతవాసులు, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు

## కొత్త పురపాలకానికి లోతట్టు సమస్యలు

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాల కొత్త పురపాలక మండలిలోని కొందరు కౌన్సిలర్ లకు లోతట్టు ప్రాంత సమస్యలు ప్రధాన సమస్య కానున్నాయి. ఆ ప్రాంతంలో గత దశాబ్ద కాలంగా సమస్యలు తిష్ట వేసి జనాలను పీడిస్తున్నాయి. నాటి పురపాలకుల్లా! లోతట్టు ప్రాంతంలో వరదలొచ్చి ముంపుకు గురి అయినప్పుడు సందర్శించి ప్రచారం చేసుకోవడానికి పురపాలకానికి ఒక నిధి. అయినా ప్రజల పరిస్థితి అధోగతి. పరకాల పురపాలక పరిధిలోని శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలు లోతట్టు ప్రాంత దారిద్ర్య పరిధిలోకి వస్తాయి. అసలు విషయానికి వస్తే రెండు దశాబ్దాల కాలంగా ఆ లోతట్టు ప్రాంతాలను మెరుగు పర్చాల్సిన పురపాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేకు చెప్పినా పట్టించుకోని దైన్య స్థితి నాలుగు పర్యాయాలుగా కొనసాగుతోంది. చివరికి కమిషనర్,కౌన్సిలర్ కు చెప్పినా పదవికే ప్రాధాన్యత నివ్వడం తప్ప పనులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం విశేషం. తమ ప్రాంత సమస్యలు తీర్చడానికి స్వయంగా ముఖ్యమంత్రియే కావాల్సిన ఆగత్య ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. ఎందుకంటే దోమలు, పాములు, విషకీటకాల భయంతో వారి నివాసాలను వీడి అద్దె ఇండ్లలో ఉండడం నిదర్శనం. ఆ ఇండ్లకు కరెంట్ కూడా ఉచితం కాదు. ఆ నివాసాలకు విద్యుత్ బిల్లు మాత్రం ప్రతి నెల యధావిధిగా వస్తూనే ఉంటుందని పొరుగింటి వారు చెప్పడం గమనార్హం. ఇల్లంతా వెలుగు నింపే దీపం అడుగులో చీకటి అన్న చందంగా లోతట్టు ప్రాంత వాసుల బతుకు అయోమయంగా మారింది. ప్రస్తుత పాలకవర్గం అయినా పదవులకే పరిమితం కాకుండా ప్రజా అవసరాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి ప్రజా ప్రభుత్వ అని నిరూపణ చేసుకోవాలని బాధితులు కోరుతున్నారు.




## సి బి సి ఐ ఎస్సీ బిసి చైర్మన్ ను సన్మానించిన జిఏఎస్‌ఎఫ్ వ్యవస్థాపకుడు

**ధర్మసాగర్ ఫిబ్రవరి 15( ప్రభాతవార్త ):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గంగారపు (జి ఏ ఎస్ ఎఫ్ )ఆదాం శాంత ఫౌండేషన్ చైర్మన్ గంగారపు అజయ్ ఇటీవల సి బి సి ఐ ఎస్సీ బి సి చైర్మన్ గా ఎంపికైన రెవరెండ్ డాక్టర్ జయరావు పొలిమేరను ఆదివారం ధర్మసాగర్ లోని పునీత అంతోని వారి దేవాలయంలో కృతజ్ఞత పూజను నిర్వహించడానికి విచ్చేసిన సందర్భంగా దివ్య పూజ బలి అనంతరం తన స్వగృహమునకు ఆహ్వానించి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా జయరావు పొలిమేర ఇటీవల మరణించిన గంగారపు ఆదాం చిత్రపటానికి నివాళి అర్పించి ప్రార్థించి జి ఎ ఎస్ ఎఫ్ వ్యవస్థాపకుడికి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ పోలుమారి గోపాల్ పొలుమారి చిరంజీవి పోలుమారి రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## దామెర మండల కేంద్రంలో ఘనంగా శివరాత్రి పూజలు దామేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు

**దామెర ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ):**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దామెర మండల కేంద్రంలోనీ శివాలయంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి భక్తులతో కలిసి అభిషేకం, అర్చనలు చేసి ప్రజలందరూ శాంతి,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ వేడుకల్లో సీనియర్ లాయర్ ముద్దసాని సహోధర్ రెడ్డీ, సర్పంచ్ గరిగే కల్పనా కృష్ణమూర్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిళ్ళ రమణ రెడ్డి,దూరిశెట్టి బిక్షపతి, రతన్, భక్తులు పాల్గొన్నారు. సాయంకాలనికి శివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేసారు.

## కార్మికులంతా ఏకమై హక్కులు సాధించుకోవాలి

**ధర్మసాగర్ ఫిబ్రవరి 15( ప్రభాతవార్త )**

:ధర్మసాగర్ మండల బి.ఎన్ .ఆర్.కె.ఎస్ సమావేశం కరుణపురం లో ఆదివారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యాతిదిగా బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత



గిన్నారపు మహేందర్ రాష్ట్ర ప్రచచారకార్యదర్శి నల్ల స్వామి విచ్చేసి మాట్లాడుతూ కార్మికులంతా ఏకమై కార్మిక హక్కలను కాలరాస్తున్న 44 కార్మిక చట్టాలను సాధించుకోవాలనికేంద్ర ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధం కావాలన్నారు భవన నిర్మాణ రంగాల కార్మికులకు అన్యాయం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేయడం సిగ్గుచేటు నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మళ్ళీ అమలు చేయాలని కార్మికుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న మోదీ అమిత్ షా లు నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారఏకెళ్ళి ఏలీయా బైరపాక సుధాకర్ మునిగాల వెంకన్న కుథతి సమ్మయ్య కట్ట శంకర్ ముదురుకొల్ల ఉపేందర్ చిట్యాల స్వామిపాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో మిన్నంటిన శివరాత్రి సంబరాలు

### శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

వర్ధన్నపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలంలోని శైవక్షేత్రాల్లో ఒక్కటైన ఇల్లంద స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ భక్తులతో కిటకిటలాడింది. మండల పరిధిలోని నల్లబెల్లి, కట్ర్యాల గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో ఉదయం నుంచే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఓం నమః శివాయ అనే పంచాక్షరీ మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, ఉపవాస దీక్షలతో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఆలయ అర్చకులు స్వామివారికి మహా న్యాసపూర్వక రుద్రాభిషేకం పంచామృత అభిషేకాలు బిల్వార్చన ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. ముఖ్యంగా ఇల్లంద గ్రామాలోని శివాలయంలో భక్తుల రద్దీ అధికంగా కనివించింది. శివలింగానికి అభిషేకం చేసేందుకు మహిళలు, యువత ఆసక్తి చూపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ సభ్యులు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తోపులాట జరగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసి దర్శనాన్ని సులభతరం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు ఆలయాల వద్ద బందోబస్తు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా రాత్రి వేళ, ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## వరంగల్ వార్త

## అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాం

### వర్ధన్నపేట 5వ వార్డు కౌన్సిలర్ శిభారాణి రాజేందర్

వర్ధన్నపేట ఫిబ్రవరి 15 ప్రభాత వార్త



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా నేతావత్ శిభారాణి రాజేందర్ లు విజయం సాధించారు. లెక్కింపు రోజు అధికార పార్టీ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు కిడ్నప్ చేశారంటూ తండా వాసులు జాతీయ రహదారిపై ధర్నా చేసిన విషయం విదితమే. ఆదివారం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. మున్సిపాలిటీ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 5 స్థానాలు గెలుచుకోగా ప్రతిపక్ష బి.ఆర్.ఎస్ 6 స్థానాలను కైవసం చేసుకుంది.1 స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించగా అదే రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లిన శిభారాణి రాజేందర్ లను వెంటనే క్యాంపుకు తరలించారు. నేడు ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉన్నందున కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆయుబ్, నాయకులు చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందజేత

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలములోని మచ్చాపూర్ లో పురాతన భక్త ఆంజనేయ సమేత శివాలయం శిదిలావస్థలో ఉండగా గ్రామస్థులు ఆలయ పునరనిర్మాణం చేపట్టారు. గ్రామానికి చెందిన వేల్పుల మమత సురేష్ దంపతులు 14,012.25 రూ:లక్కర్స్ శ్రీలత రవి కుమార్ 10,016/ రూ:పెరుమాండ్ల రమ్య ప్రవీణ్ 10,016/ రూ: ఆలయ ఛైర్మెన్,శాశ్వత పురోహితులు దూపం మ్నత రాజు కు 34044.25 రూపాయల నగదును ఆదివారం అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఆలయ ఛైర్మెన్ మాట్లాడుతూ శివుడు, ఆంజనేయ స్వామి ఒకే గర్భగుడిలో ఎక్కడి ఆలయాలలో ఉన్నట్లు దాఖలాలు లేవని అన్నారు. మచ్చాపూర్ గ్రామం లో కాకతీయుల పరి పాలన కాలంలో పాల రాతి శివలింగం తో కూడిన, హనుమాన్ విగ్రహాన్ని పడమర ముఖ ద్వారం తో ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమములో గ్రామస్థులు గటికే నాగరాజు,దూపటి యుగేందర్, పత్తిపాక దామోదర్, వెంకటేశ్వర్లు, మొగసానిరమేష్,మంద రమేష్, బిల్ల చంద్రమోళి, టప్పకాని యాకయ్య,బిల్ల కోదండ పాణి,కోల సునీల్, నాడ్నె ప్రశాంత్, వనపర్తి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సద్గురుశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### హాజరైన పరకాల శాసనసభ్యులు.

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలం విశ్వనాధ పురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సద్గురు "శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి " వేడుకల్లో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవము సేవాలాల్ మహారాజ్ అని జయంతి శుభాకాంక్షలు తెలిపారు .బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ నిలిచారని ,అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తి అని అన్నారు. వాటిని రక్షి ంచడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వము బంజారుల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందన్నారు

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు

### బైక్ ర్యాలీ

వరంగల్ సిటి ఫిబ్రవరి15 ప్రభాతవార్త



బంజారాల ఆర్యాధ్య దైవంగా కొలిచే సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ గోర్మాటి మలావ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని రంగశాయిపేట నాయుడు పెట్రోల్ పంపు వద్ద గల సేవాలాల్ మందిరంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి ప్రత్యేకపూలు చేశారు. బంజారాల సాంప్రదాయాలతో హోమం( భోగ్ బండారో), వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజార నాయకులు మాట్లాడుతూ త్వరలోనే సేవాలాల్ మందిరాన్ని పూర్తి స్థాయిలో నిర్మిస్తామని అందుకు ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. సేవాలాల్ స్థలం కోసం కొందరు దుండగులతో కలిసి వరంగల్ జిల్లా నల్లవెల్లి మండలం బడ్జెట్ తండా కు చెందిన సర్పంచ్ జాటోత్ రవి సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని చోరీ చేయడం జరిగిందని, ఫేక్ డాక్యుమెంట్లతో సేవలల్ మహారాజ్ మందిరం ను కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనంతరం బంజారాల వేశదారణలతో చిన్నారులు,మహిళలు చేసిన నృత్యాల తో అలరించారు. అన్నదాన కర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు పెట్రోల్ పంపు నుండి ఖిలావరంగల్ పెట్రోల్ పంపు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడు కల్లో నిర్వహణ కమిటీ అధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, ప్రధాన కార్యదర్శి తారాచంద్ నాయక్, కోశాధికారి మహేశ్వర్ నాయక్,రాము నాయక్, మల్సూర్ నాయక్, సీతారాం నాయక్, బాదావత్ బాలాజీ నాయక్, హరిలాల్ నాయక్, వీరన్న నాయక్, బద్రు నాయక్, ప్రసాద్ నాయక్, హుస్సేన్ నాయక్, 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క కొమురెల్లి యాదవ్,43వ డివిజన్ అధ్యక్షుడు చింతా ప్రకాష్, మాడుగుల రాజ్ కుమార్, లోక్ నాయక్, విజయ్ మాలోత్, తిరుపతి, సేవాలాల్ టి వి అధినేత సునీత,నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి

### ఉత్సవాలు నిర్వహించిన గోర్ బంజారా యువత

వర్ధన్నపేట/ఫిబ్రవరి 15 ప్రభాత వార్త



వర్ధన్నపేట మండలం చంద్రుతండా గ్రామ సర్పంచ్ నీలా రవి ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అందరూ గ్రామపంచాయతీ ఆవరణలో సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని పెట్టి పూజలు నిర్వహించిన అనంతరం ముఖ్య అతిథిగా గోర్ సిక్వాడి వచ్చారిదళ్ రాష్ట్ర ప్రముఖ్ కె పి నాయక్ పాల్గొని సంత్ సేవలాల్ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొని సంత్ సేవాలాల్ చూపిన బాటలో అందరూ నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుతండా గ్రామ సర్పంచ్ భూక్యా నీలా రవినాయక్, ఉపసర్పంచ్ భూక్యా బుజ్జి భద్రునాయక్, వార్డుమెంబర్లు, దేశ్య , వెంకన్న,వెంకటేష్, రాజు, నెహ్రూ, స్వామి, రాజేందర్ రాథోడ్, తండా నాయకులు,రామచంద్రు, వెంకన్న, శ్రీరాములు,రవి, రాజు, బోజ్యా, గోర్సేన నాయకులు, చిట్టిబాబు, కృష్ణ, మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**- శివాలయాలలో పోటెత్తిన భక్తజనం**

**పభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా వ్యాప్తంగా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా జనగామ జిల్లాలోని పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంతోపాటు బచ్చన్నపేట మండలం కొడ్వటూరు సిద్దేశ్వరాలయాలలో బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాలలో స్వామివారికి నిత్యపూజలు, కళ్యాణంతోపాటు అభిషేకాలు నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జనగామ జిల్లాకేంద్రంలోని చీటకోడూరులోని శ్రీ పంచకోసు



రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా స్వామివారికి అభిషేకాలతో భక్తులు పోటెత్తారు. అలాగే జిల్లాకేంద్రంలోని వాడ వాడలోని శివాలయాలతోపాటు అన్ని దేవాలయాలలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- శ్రీ ఉమామహేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించిన డీసీపీ దంపతులు..:**

జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో శివరాత్రి సందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ దంపతులు ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పూజాకార్యక్రమం అనంతరం దేవాలయం అయ్యగారు సాంబమూర్తి శర్మ డిసిపి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శివరాత్రి సందర్భంగా దేవాలయం ప్రాంగణంలో నమ పార్వతీ పతయే హర హర మహాదేవ శంభో శంకర అంటూ నామస్మరణ చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ సభ్యులు డిసిపిని ఘనంగా సత్కరించారు.

జనగామ వార్త



## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**జనగామ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు (సోమవారం) మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉన్నసందర్భంగా ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**తరిగొప్పుల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తరిగొప్పుల మండలంలోని దైవాలయాలు ఆదివారం భక్తులతో వెల్లి విరిసాయి. మండలకేంద్రంలోని స్థానిక శంబులింగేశ్వర స్వామి దేవాలయంలో రుద్రాభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా అర్చకులు బృంగి శివాజీ, సతీష్‌శర్మ శివ పార్వతుల కళ్యాణము జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు శివపార్వతి మూర్తుల ఊరేగింపును భజన కీర్తన లతో ఘనంగా నిర్వహించారు.

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**- సిద్దేశ్వరాలయంలో పోటెత్తిన భక్తజనం**

**- సిద్దేశ్వరస్వామికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకపూజలు**

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శివాలయాలు శివ నామస్మరణతో మార్మోగాయి. కొడవటూరు సిద్దేశ్వర ఆలయంలో తెల్లవారుజామునుంచే భక్తు లు ఆలయాలకు పోటెత్తారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, పూజలు కొనసాగాయి. భక్తులు ఉపవాస దీక్ష చేపట్టారు. పలు ఆలయాల్లో స్వామిఅమ్మవార్ల క ల్యాణోత్స వం కనులపండువగా సాగింది. రాత్రంతా భక్తిశ్రద్ధలతో



శివజాగరణ చేశారు. భక్తి పాటలు, గాన కచేరీలు చేపట్టారు. పలు ఆలయాల్లో సాంస్క ృతిక ప్రదర్శనలిచ్చారు.

– సిద్దేశ్వరస్వామికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకపూజలు

తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా కొడవటూరు సిద్దేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ ఈవో చిందం వంశీ, అర్చకులు ఆయనకు సాంప్రదాయ స్వాగతం పలికారు. దేవస్థానం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరస్వామి దేవస్థానం ఈవో చిందం వంశీ, సర్పంచ్ నీల కవిత మురళి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతవెంకటచారి, ఆలయ మాజీ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, మాజీ దర్మకర్తలు నిమ్మకరుణకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## ఆంధ్రతండాలో సేవాలాల్ జయంతి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

సంతు సేవలల్ జయంతి వేడుకలు రఘునాథపల్లి మండలంలోని ఆంధ్రతండా గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ భుక్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో 287వ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు తదితర గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూజలు నిర్వహించి, భోగ్ బండారం (పూజా కార్యక్రమం) నిర్వహించారు. అనంతరం ప్రత్యేక హోమం నిర్వహించి గ్రామ అభివృద్ధి, శాంతి, సౌభ్రాతృత్వంకోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భుక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, వారి ఆశయాలను అనుసరించడం ద్వారా గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. తరువాత గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, భక్తి భావంతో ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సామరస్య భావాలు మరింత బలపడ్డాయి

## ఘనంగా మహాశివరాత్రి



**నర్మెట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

నర్మెట మండల ప్రజలు మహాశివరాత్రి పర్వదినాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అభిషేక ప్రియుడైన మహాశివునికి భక్తులు విభూది, చందనం, పంచామృతం, ఫల పుష్ప పత్రాధులతో ప్రత్యేకపూజలు అభిషేకాలు హోమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జాగరణ కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమాలలో పురోహితులు పార్నంది సతీష్ శర్మ, ప్రయాగ నాగభూషణశర్మ, పూజాధికాలు నిర్వహించగా ఆలయాల చైర్మన్లు గంగం నరసింహారెడ్డి, సరిత, జంగిటి అంజయ్య, లలిత, రామిని శివరాజ్ గుప్తా దంపతులతోపాటు రంగరాజు వెంకటరమణారావు, సునీత మల్లాడి కృష్ణారెడ్డి, సురేఖ, జోగి పర్తి ఉపేందర్, కవిత, దేవులపల్లి రామ్ రెడ్డి, కళావతి, చిర్రా వెంకట్ రెడ్డి, పాతూరి శేఖర్, దన్నారపు మురళి, బిజ సత్యనారాయణ, ఆమేడపు లక్ష్మారెడ్డి, నీలమ్మ, పాతూరు శ్రావణి, ఆనందాసు నాగరాజు తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్సీ కాలనీలో ఇళ్ళలోకి సాగర్ నీరు

**తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం ఎస్సీ కాలనీలో సిరిపురం మేజర్‌కు వచ్చే సాగర్ నీరు కాలువ పక్కన ఉన్న ఇళ్ళలోకి చేరడంతో కాలనీ వాసులు లబోదిబోమంటూ గుండెలు బాదుకున్నారు. గ్రామం నడి మధ్యలో ఏన్కూరు మెయిన్ కెనాల్ నుండి సిరిపురం మేజర్ కాలువ ఉండగా ఒక్కసారే కాలువలోకి నీరు వరదలా రావడంతో ఇళ్ళలోకి ప్రవేశించాయి.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన వెల్ది మోడల్‌స్కూల్ విద్యార్థులు



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో నిర్వహించిన సీఎం కప్ కరాటే సెలక్షన్స్‌లలో స్పోర్ట్స్ కాయ్ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా, కోచ్ అనిల్ దగ్గర శిక్షణ పొందిన వెల్ది మోడల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి సిద్ధార్థ గౌతమ్ ఎబౌ 14 ఇయర్స్ విభాగం, 50కేజీ గ్రూపులో విజయం సాధించారు. ఈనెల హైదరాబాదులో 21నుండి 24వరకు జరిగే సీఎం కప్ కరాటే పోటీలలో పాల్గొని విజయం సాధించి వారి గురువుకు, సంస్థకు, స్కూలుకు, జిల్లాకు పేరు తీసుకురావాలని గ్రాండ్ మాస్టర్ నాయిని సదానందం కోరుతూ అభినందించారు. ఇదే సీఎం కప్ టోర్నమెంట్లో 800మీటర్స్ రన్నింగ్ ఈవెంట్లో వెల్ది మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండ్ ఇయర్ సిఈసి విద్యార్థి గొల్లూరి చందు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అంతకుముందు జరిగిన ఫుట్బాల్ టోర్నమెంట్లో కూడా చందు రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపిక అయ్యాడు. చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను పిఈటి మారపాక రాజయ్యను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, జయశ్రీ, రుద్రమదేవి, వినీల, రాజు, తుమ్మ రవి, బాలరాజు, ఒకేషనల్ టీచర్ వెనీల్, తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో సోమలింగేశ్వర దేవాలయం

**తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మహాశివరాత్రిని పురస్కరించుకుని మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో ఉన్న సోమలింగేశ్వర స్వామి దేవాలయం శివనామ స్మరణతో మారుమ్రోగింది. భక్తులుఉదయాన్నే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం, మహా నైవేద్యం, హారతి కర్పూరం అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త పులి నారాయ ణరావు, ఆలయ గౌరవ అధ్యక్షులు గుర్రం నాగేశ్వరరావు, ఆలయ చైర్మన్ బాసాటి వెంకట కృష్ణ, వైస్‌చైర్మన్ విలాసాగరం వెంకటేశ్వర్లు, కోశాధికారి ముకుందరావు, కార్యదర్శి విలాసాగరం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సేవాలాల్ కృషి నేటి సమాజం ఎప్పటికి మరిచిపోదు

**నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

సేవాలాల్ కృషి నేటి సమాజం ఎప్పటికి మరిచిపోలేమని సేవాలాల్ యూత్ బాధ్యులు తేజావత్ శ్రీకాంత్ అన్నారు. సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో మనుబోతులగడ్డ తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్ బౌగ్ బండారో నిర్వహించారు. అనంతరం మనుబోతుల గడ్డ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తండా పెద్ద మనుషులు మీట్య శ్రీను, బాలు, నరసింహా, రవీందర్, రాములు, ఈర్య, డోలి, వాగ్య, నాగేష్, రాజకుమార్, శ్రీను, ఫూల్య, ఈర్య బద్రు తదితర తండావాసుల సమక్షంలో యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ బాధ్యులు మాట్లాడుతూ దేశంలో మతమార్పిడులకు వ్యతిరేకంగా బంజారా



జాతిని ఏకం చేసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు భారతదేశం అంతట స్వయంగా పాదయాత్ర చేసి బంజారాల జీవితాలలో వెలుగును నింపిన సేవాలాల్ జయంతి వేడుకలు తండాలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఊరికి దూరంగా నివసిస్తున్న నాగరికతలో సాంస్కృతి సాంప్రదాయాలలో ఏమాత్రం తగ్గకుండా విభిన్న ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు తండావాసులకు నేర్పి ప్రపంచంలోనే ఒక విభిన్న విశిష్టమైన జాతిగా బంజారా జాతిని నిలబెట్టేందుకు సేవాలాల్ చేసిన కృషి ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్, తిరుపతి, రాజేందర్,అనిల, సంతోష్, సుశాంత్, హర్షిత్, రాహుల్,పెద్ద ఎత్తున మహిళలు తండావాసులు పాల్గొన్నారు.

# శివాయ తాండవ భవయతాండవ ఆనందతాండవ నటరాజ

**-అంగరంగ వైభవంగా శివరాత్రి మహోత్సవ వేడుకలు**

**-శివాలయాలకు పోటెత్తిన భక్తజనం**

**నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

శివోహం శివోహం శివోహం హర హర మహాదేవ శంభో శంకర.. అంటూ భక్తజనం పరవశంతో ఆ పరమశివుని ప్రార్థిస్తూ శివరాత్రి పర్వదిన వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతోపాటు మండలంలోని గుండ్లపహాడ్. మేడపల్లి. కొండాపూర్. గ్రామాలలో శివాలయాల్లో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం వేకువ జాము నుండి భక్తులు దర్శనానికి పోటెత్తారు. దేవాలయంలో ఉదయం ఐదు గంటలకు సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణ ఉత్సవ



విగ్రహాలకు నూతన వస్త్రాల అలంకరణ కార్యక్రమాలు చేపట్టిన అనంతరం అభిషేకాలు అర్చనలు నిర్విరామంగా కొనసాగాయి. దేవాలయాల అర్చకులు భక్తులకు సంకల్పాన్ని ఉచ్చరించి అనంతరం మహా అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు (మారేడు) బిల్వదళాలతో గంగాజలంతో జంగమయ్యకు మనసారా అభిషేకాన్ని చేసుకున్నారు. కొన్ని దేవాలయాల్లో మధ్యాహ్నం వేళలో శివ కళ్యాణం నిర్వహించగా రాత్రివేళ పార్వతి సమేత శ్రీ రాజరాజేశ్వర స్వామికి కళ్యాణాన్ని నిర్వహించారు. మొత్తంగా మండలంలోని శివనామ స్మరణతో శివరాత్రి పర్వదిన వేడుకలు మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. దేవాలయాల్లో అర్చకులు భక్తులకు అన్నామృత జలాన్ని ప్రసాద రూపంలో వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల ధర్మకర్తలు దేవాలయాల అర్చకులు.దేవాలయ కమిటీ చైర్మన్లు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జనాయక్‌తండాలో ఘనంగా సంత్‌సేవాల్ జయంతి

**నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

నర్సంపేట మండలం బొజ్జనాయక్ తండలో ఆదివారం సద్గురు సంతు శ్రీ శ్రీ సేవలల్ మహారాజ్287జయంతి ఘనంగా నిర్వహించారు. బొజ్జ నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ మందిరంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి తండ నుండి నర్సంపేట వరకు భారీగా ర్యాలీ తీసి బంజారా ఆరాధ్య దైవాన్ని చాటుకున్నారు. బోగు బండారు కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి బోడ అనిల్ నాయక్, మరికొంతమంది జాతి పెద్దలు, గ్రామ సర్పంచ్ భూక్య లలిత వీరునాయక్, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, సేవాలాల్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సునీత గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు అజ్మీర నారాయణ, భూక్య జగ్గు, భూక్య సారయ్య,



భుక్య బద్రు, భూక్య కసన, భూక్య సక్రు, అజ్మీర శ్రీనివాస్. భూక్య వీరన్న (గోడి). అజ్మీర వీరన్న. అజ్మీర మేగు అజ్మీర నందు. భుక్య రాజు . భూక్య లక్పతి. అజ్మీర మంగు.అజ్మీర బాలు. అజ్మీర తిరుపతి. అజ్మీర మంగు భూక్య ప్రజా కుమార్.అజ్మీర నరేష్. దప్పు బద్రు. దప్పు కిషన్. బట్టు సౌమ్య. గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదిన వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఆలయాలకు తరలి వెళ్లారు ఉదయం నుండే స్థానిక సిద్ధి శివాలయంతో పాటు కోనాపురం ఉప్పరపల్లి, లింగాపురం, లింగగిరి తదితర గ్రామాల్లో ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో శివలింగాల వద్ద స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు ఆయురారోగ్యాలతో పాటు పిల్లపాపలంతా చల్లంగా ఉండాలంటూ భగవంతుని వేడుకున్నారు. కాగా చెన్నారావుపేటలోని ఆలయంలో రాత్రి భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అలాగే స్థానిక సిద్దార్థ గురుకులం విద్యార్థుల తోపాటు వివిధ పాఠశాల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.




# మహాశివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి



**నెక్కొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారి వెంట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివ, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్యా, మడిపల్లి సర్పంచ్ వినోద్ లోక్‌నాయక్, కొనిజెటి బిక్షపతి, చల్లా పాపి రెడ్డి, రగోత్తం రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, అప్పలరావు పేట సర్పంచ్ ఉడుగుల అశోక్, ఉపసర్పంచ్ మాలి బిక్షం, మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, వడ్డే యాకంబ్రం, వార్డ్ మెంబెర్ బొల్ల కుమార్, యాసం హరికృష్ణ, సొల్తీ నాగరాజు, మార్తా మూర్తి, కొయ్యడ శ్రీనివాస్, ఇటికలా కట్టయ్య, బొమ్మ అంకుశం, ముత్యం రాజు, బొల్ల రాజమల్లు, ఉడుగుల రాజు, జోసిక్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు ప్రతిపక్షాలకు చెంపపెట్టు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపు ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టు లాంటిది అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమీనాబాద్ గ్రామ ఉపసర్పంచ్ బండి హరీష్ అన్నారు . కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించిన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు ఈఎన్నికలు నిదర్శనం అన్నారు. అలాగే నర్సంపేట నియోజకవర్గం లో ప్రజలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పక్షాన ఉంటారన్నారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమతో పాటు పార్టీ అభివృద్ధి లక్ష్యఇ ముందుకు వెళ్తామన్నారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కంటే మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక విజయం సాధించామన్నారు. నిన్న మొన్నటి వరకు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతిపక్ష బిఆర్ఎస్ బిజెపిల నోళ్లు మూతపడ్డాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకే కట్టుబడి పనిచేస్తుందన్నారు. రానున్న మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలో సైతం కాంగ్రెస్‌దే గెలుపు అన్నారు. గ్రామస్థాయి నుండి కార్యకర్తలు నాయకులంతా ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి పాటుపడతామన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు మల్లమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని కుమారులు బిక్షపతి, దండు శంకర్‌లను మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌లు పరామర్శించి ప్రార్థీవ దేహానికి పూలమాల వేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా మెపా ముందుంటుందన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు మనోధైర్యం కల్పిస్తుందన్నారు. ఈ పరామర్శలో మెపా జిల్లా ఉపాధ్యక్షులు జటబోయిన శ్రీనివాస్,కుమారస్వామి, రాజేందర్, దండు శ్రీనివాస్, ప్రవీణ్, నర్సయ్య, అచ్చయ్య, సురేష్, జటబోయిన అశోక్, నాగరాజు, కార్తిక్, రామ్‌చందర్, పొన్నం శ్రావణ్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి నిరంతర విద్యుత్ సరఫరా

భూపాలపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ఎన్పీడీసీఎల్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సర్కిల్ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా అందించామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి మల్చూరు పేర్కొన్నారు. విద్యుత్ వరంగా సర్కిల్ పరిధిలోని అన్ని శివాలయాలకు ముమ్మర ఏర్పాట్లు చేసి విద్యుత్ సరఫరా అందించామని , మీరుమిట్లు గొలిపేలా విద్యుత్ వెలుగులతో ఆలయాలు ప్రకాశిస్తున్నాయని చెప్పారు. ఎక్కడ అంతరాయం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని వివరించారు . ముందస్తుగా లోడ్ అంచనాకు అనుగుణంగా ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచామని , తీగలకు చెట్ల కొమ్మలు తగలకుండా కొమ్మలను కత్తరించామని , లైన్ల మధ్యల తగలకుండా స్పేసర్స్ పెట్టామని చెప్పారు . 24 గంటలు పర్యవేక్షణ చేసేలా అదనపు సిబ్బందిని నియమించామని చెప్పారు . అధికారులు క్షేత్ర స్థాయిలో అన్ని శివాలయాలను నేరుగా పర్యవేక్షి స్తున్నారు. ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు అందిస్తూన్నారు , ఆధికారులు, ఉద్యోగస్తులు , సిబ్బంది కృషి , నిబ్బద్దత్తో మహా శివరాత్రి పర్వదినాన్ని సక్సెస్ చేశామని చెప్పారు.

## ఎస్సారెస్పీ కాలువలో పడి 56 గోర్లు మృతి

టేకుమట్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



టేకుమట్ల మండలంలోని ఆరేపల్లి గ్రామ శివారులో ఎస్సా రెస్పీ కాలువలో పడి 56 గొర్రెలు మృతి చెందాయి. వివరాలు లోకి వెళితే ఆరేపల్లి గ్రామంలో మేత కోసం గొర్రెలు ఎస్సా రెస్పీ కాల్వ దాటుతుండగా, సిమెంటుతో నిర్మించిన కాలువ అవడం, నీటి ప్రభావం రావడం వలన గొర్రెలు దాటే క్రమంలో ఒకదానిపై ఒకటి పడి శ్వాస ఆడ లేక 56 గొర్లు మృతి చెందినట్లు. గొర్ల కాపరి అయిన కుర్ర వీరయ్య అన్నారు. చనిపోయిన గొర్రెలలో టేకుమట్ల మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన కుర్ర వీరయ్య గోర్లు 26, కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన బక్కతట్ల రమేష్ గోర్లు 13, బుద్ధి రాజు గోర్లు 10, హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం దేశరాజు పల్లి గ్రామానికి చెందిన ఐలయ్య గోర్లు 5, టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన కల్లూరి రమేష్ గొర్రె 1, గొల్లపల్లి సమ్మయ్య గొర్రె 1 మృతి చెందినట్లు. గొర్ల కాపరులు అయినా కుర్ర వీరయ్య, బక్కతట్ల రమేష్ తెలిపారు. సుమారు 56 గొర్ల విలువ 840000 రూపాల విలువ ఉంటాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై దాసరి సుధాకర్, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ గొర్రె మల్లయ్య, రాఘవ రెడ్డి పేట సర్పంచ్ వంగ మమత శ్రీధర్, సంఘటన స్థలానికి చేరుకొని. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పశు వైద్యాధికారి చనిపోయిన గొర్రెలను పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కుర్ర మల్లయ్య మాట్లాడుతూ. చనిపోయిన గొర్ల యజమానులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానని అన్నారు.

## గట్టు మల్లన్న ఆశీస్సులతో ప్రజలంతా క్షేమంగా ఉండాలి

**గట్టు మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ ప్రత్యేక పూజలు**

టేకుమట్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని బోర్నపల్లి గుట్టపై వెలసిన గట్టు మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవనం కొనసాగించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని రాఘవ రెడ్డి పేట, వెలిశాల, బోర్నపల్లి గ్రామాలలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో శివనామ స్మరణతో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల కొడవటం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తు పనులు ప్రారంభించారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేవాలయాలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్,రాఘవరెడ్డిపేట సర్పంచ్ వంగ మమత శ్రీధర్ గౌడ్, వెలిశాల సర్పంచ్ బొడ్డు తిరుపతి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గిన్నారపు ఆదినారాయణ భవిష్యత్ తరాలకు ఆదర్శం

**ప్రొఫెసర్ కాశీం**

**ఆదినారాయణ తొవ్వ నేర్పిన**

**పాఠం పుస్తక ఆవిష్కరణ**

చిట్యాల, ఫిబ్రవరి 15 ప్రభాత వార్త :



మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ ఉస్మానియా యూనివర్సిటీ, తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తూ అతని కలానికి పదును పెట్టి సాహిత్యం వైపు అడుగుడుతున్నారు. అతని కలం నుండి జాలువారిన రచన తొవ్వా నేర్పిన పాఠం పుస్తకము ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ , సాహితి జిగిష ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా చిట్యాల ప్రాంత సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చింతకింది కాశీం, తెలుగు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య యన్. గోపి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు, ఆచార్య. రజిని తెలుగు శాఖ అధ్యక్షులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రొపెసర్ కాశిం, ఆచార్య దార్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదినారాయణ మారుమూల పల్లె నుంచి ఉస్మానియా యూనివర్సిటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసే స్థాయి రావడం ఒక గొప్ప అవకాశం అని ప్రశంసించారు. చదువు పేదరికానికి అడ్డు కాదని స్పష్టం చేశారు. ఆదినారాయణ భవిష్యత్తు తరాలకు మార్గదర్శిని ప్రశంసించారు. ప్రస్తుత సమాజంలో నెలకొన్న సామాజిక అంశాలను ప్రస్తావిస్తూ కవిత సంపుటి తీసుకురావడం ఒక గొప్ప మార్పు అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ డా. గిన్నారపు ఆదినారాయణ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. తొవ్వ నేర్పిన పాఠం అనే పుస్తకం చదివితే ప్రతి ఒక్కరి కంటి నుండి కన్నీటి ధార రావడం అనేది ఖయం అని సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ అన్నారు. ప్రతి ఒక్కరు ఆదినారాయణ రచించిన పుస్తకాన్ని చదవాలని పేర్కొన్నారు. తొవ్వ నేర్పిన పాఠం ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీ ల నుండి ప్రముఖులు, పుస్తక ప్రేమికులు, అభిమానులు, డాక్టర్ ఆదినారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






## గుండెపోటుతో జీపి సిబ్బంది మృతి

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త:



మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోయంపిబ్ల్యూ వర్క్ గా పనిచేస్తున్న వనపర్తి తిరుపతి ఆదివారం గుండెపోటుతో మృతిచెందాడు. వనపర్తి తిరుపతి కుటుంబానికి మాజీ సర్పంచ్ పెంతల రాజేందర్ ఆర్థిక సహాయం అందజేశారు.

## లక్ష్మీనరసింహస్వామి వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

రేగొండ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి పునర్ ప్రతిష్టాపన, బ్రహ్మోత్సవాల గోడపత్రికను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఆదివారం మండలంలోని లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయానికి భూపాలపల్లి ఎమ్మెల్యే హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 18 నుండి జరిగే స్వామి వారి పున ప్రతిష్టాపన కార్యక్రమా వివరాలను అడిగి తెలుసుకున్నారు. పునర్ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన భక్తుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 18 నుండి పునర్ ప్రతిష్టాపన కార్యక్రమం తో పాటు, మార్చి ఐదు వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో భక్తులందరూ పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. కొడవటంచ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుందని అన్నారు. పున ప్రతిష్టాపన, బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ప్రతిరోజు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ వారు అన్నదాన కార్యక్రమాన్ని చేపడతారని తెలిపారు. ఈ ఉత్సవాలలో భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే కాకుండా గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చావటి మొగిలి, ఉపసర్పంచ్ బోగిరి రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, మాజీ ఎంపిటిసి ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, మాజీ సర్పంచ్ పబ్బ వెంకన్న, నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, కోలేపాక సాంబయ్య, ఆలయ సిబ్బంది కొమర్రాజు రవీందర్, గోరంటల శ్రావణ్, సోన్నాయిల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాభిషేకంలో మాజీ సర్పంచ్ ఎండి మంజూరు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఎనిమిది వందల సంవత్సరాల క్రితం ఏర్పడ్డ శ్రీ ఉమామహేశ్వర మందిరంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలలో ఆదివారం లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శివాభిషేకం నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషంతో వర్ధిల్లాలని ఆయన కోరారు. కుల మతాలకతీతంగా మాజీ సర్పంచ్ ఎండి మంజూరు రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట లొంక కేసారం వార్డు సభ్యులు ఉగ్గే మల్లీశ్వరి సది, రామ్మూర్తి, నామని శ్రీకాంత్ తదితరులున్నారు.

# కన్నుల పండుగగా

## -అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి తిరు కళ్యాణం



గార్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: మండలకేంద్రం నుండి అప్పసముద్రం సమీపంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధి చాంప్లతండాలో గంగమ్మ వరంతో స్వయంబుగా వెలసిన అన్నపూర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వేద పండితుల మంత్రోత్సరణాలు, సన్నాయిమేళ తాళాలు నడుమ అమ్మవారు స్వామివారలకు తిరుకళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున 5గంటల నుండి ఆలయంలో కాశీ విశ్వేశ్వరస్వామికి వేద పండితులు రామాచార్యులు సాయి ఫణింద్ర బృందం వేదమంత్రోత్సరణలతో భక్తులతో రుద్రాభిషేకం తదుపరి ఆలయ ఆవరణలో హోమం నిష్టగా ఘనంగా నిర్వహించారు. స్వామివారి, అమ్మవారిల విగ్రహాలకు వసుపుగంధం, కుంకుమ సమర్పించి గజమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మండపంలో వేద మంత్రోత్సరణల మధ్య వేంపు చేశారు. అమర్‌సింగ్‌కాంతి, గోపి సుజాత దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ గంధం పూలు, పండ్లు సమర్పించి కళ్యాణ ఘట్టంలో పీటల మీద కూర్చొబెట్టగా సన్నాయి మేళ తాళాల నడుమ జిలకర బెల్లం, తిరు కళ్యాణ తంతు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హరహర మహాదేవ శంభో శంకర భక్తుల నామస్మరణలతో ఆలయ ప్రాంగాణం మారుమోగింది. అనంతరం స్వామివారు, అమ్మవార్లకు పల్లకి సేవ శోభాయాత్ర నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నందీశ్వరునికి పంచామృతాలతో భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు లస్కర్, శాంతి, శంకర్ స్వాతి, మదన్ లాల్ మౌనిక, అమర్‌సింగ్ కాంతి, శ్రీకాంత్ జానకి, జయంతి సరోజ రామచంద్రు, రమేష్, కరుణాకర్ మోహన్, శ్రీను, గోపి, గోగి సుజాత లక్ష్మి, క్రాంతి, సౌజన్య, అచ్యనాయక్, ప్రవీణ్, రోజా బాలు, రమేష్, మాధురి, అరుణ, మాధవి, యాకమ్మ, ఉష, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకంఠ మహేశ్వర స్వామికి బోనాలు

గార్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



గౌడ కులస్తులు ఇంటిల్లిపాది భక్తిశ్రద్ధలతో కొలిచే ఆరాధ్య కుల దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామికి గౌడకులస్థులు ఆదివారం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించడం ఆనవాయితీ. ఉదయం ఆలయంలో కంఠమహేశ్వర స్వామికి సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాసరావుఉమ దంపతులు పీటల మీదు కూర్చొని పట్టు వస్త్రాలు, పసుపుకుంకుమ, పూలు సమర్పించి వేద పండితులు చల్లా శ్రీరామశాస్త్రీ బృందంచే రుద్రాభిషేకం, తిరు కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం గౌడ కులస్థులు ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుల్లు, డీజే పాటలు, పూనకాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా బొడ్రాయితల్లిని దర్శించుకొని కంఠమహేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మేజర గ్రామపంచాయతీ బానోత్ పార్వతి హతిరాంనాయక్ పాల్గొని ప్రారంభించారు. మహిళలు వనమైసమ్మ, ఏడుతాళ్ల ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవతలకు ఘనంగా బోనాల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు కత్తి సత్యం, తొడేటి రాముడు, సత్యనారాయణ, కృష్ణ, కందునూరి ఈశ్వర్‌లింగం, శ్రీనివాస్, రాము, సురేష్, రాజు, కోటేష్, వెంకన్న, కుమార్, రవి, నాగరాజు, దుర్గారావు, అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## వెన్నం రాఘవేందర్ రెడ్డికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

బయ్యారం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



కాంగ్రెస్ నాయకులు వెన్నం రాఘవేందర్ రెడ్డి మృతిపట్ల బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిపి కిషన్‌నాయక్, పెద్దినేని వెంకటేశ్వరరావు, నాయిని శ్రీనివాస్ రెడ్డి, నందగిరి భద్రయ్య, తుపాకుల సతీష్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రెడ్యాల గ్రామంలో వెన్నం నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ విషాద సమయంలో వెన్నం కుటుంబానికి ధైర్యం కలుగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,పిబ్రవరి15,ప్రభాతవార్త:



సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక శనిగపురం ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సేవాలాల్ వెంకన్ననాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో యువత నడువాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భక్తి మార్గంలో నడువాలని, బంజారాల అందరికి పాడిపంటలు బాగుండాలని, తండా సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని సూచించారు. సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రభుత్వం పది కోట్లు కేటాయించాలని, ప్రభుత్వ సెలవు దినం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్, డాక్టర్ నెహ్రురాథోడ్, కర్నావత్ వెంకన్న, భూక్య నెహ్రునాయక్, ధరావత్ భాస్కర్‌నాయక్, రాంజీ నాయక్, మోతీలాల్, సురేష్‌నాయక్, లింగ్య నాయక్, బన్సిలాల్, స్రవంతిబాయి, శ్రీనునాయక్, కిషన్‌నాయక్, రామదాసు, దేవేందర్ నాయక్, శంకర్‌నాయక్,రవినాయక్, రమేష్‌నాయక్, అమలబాయి, లక్ష్మి, సాయి, మీనా, మౌనిక, జాబిల్లి తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామికి మకర తోరణం వితరణ

చిన్నగూడూరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం చిన్నగూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో శైవ ఆలయాలలో శైవనామ స్మరణతో తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయాలకు వెళ్లి అభిషేకాలు రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నగూడూరు మండలకేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. సంద స్వరూప శివలింగానికి 12వేల విలువ కలిగిన పంచ లోహాలతో చేయబడిన మకర తోరణాన్ని వితరణ చేశారు. శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరణ చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## వెన్నం రాఘవేందర్‌రెడ్డి కుటుంబానికి కొత్తపేట సర్పంచ్ పరామర్శ

బయ్యారం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



తెలంగాణలో గుర్తింపు పొందిన వెన్నం రాఘవేందర్ రెడ్డి మృతి పట్ల కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. రెడ్యాల గ్రామంలో వెన్నం నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రాఘవేందర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆదివారం తెలిపారు. ఈ విషాద సమయంలో వెన్నం కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సర్పంచ్ వెంట వెంకటేశ్వర రావు, శీలంవెట్టి చంద్రయ్య, రాంబాబు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

బయ్యారం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలో ఆదివారం లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ 287జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బయ్యారం మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవినాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతి, బాల్యతండ సర్పంచ్ అజ్మీర దేవోజి, గుగులోతు కిషన్‌నాయక్, దారావత్ నాగు, ఆంగోత్ శ్రీకాంత్‌నాయక్, బాబునాయక్, రూప్లా నాయక్, సుమ్లా, వస్య, సాదు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న జగ్గుతండ,బయ్యారం సర్పంచ్‌లు

బయ్యారం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో పెద్దగట్టు లింగామంతుల ఆలయంలో మహాశివరాత్రి వేడుకల్లో జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ, బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్ నాయక్ , ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదవ సంఘ నాయకులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో సన్ రైజ్ టీ స్టాల్‌ను బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. పెద్దినేని శాంత వెంకటేశ్వర రావు, మండ రేణుక, నందిపాటి భవాని, ఆకునూరి సూర్యనారాయణ, లింగయ్య, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

గూడూరులోని సనాతన శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని ఆదివారం రాత్రి కనువిందుగా, వైభవోపేతంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంలో మూడు రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చివరి రోజైన ఆదివారం కళ్యాణోత్సవ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఆ రోజు సాయంత్రం నుండి పలు వేడుకలు నిర్వహించారు. తొలుత స్థానిక లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో శివపార్వతుల ఎదురుకోలు కార్యక్రమాన్ని భక్తుల జయ జయ ధ్వానాల మధ్య నిర్వహించారు. అంతకు ముందు ఆది దేవతలను పలువురు భక్తుల గృహాలలో పెళ్ళికొడుకుగా పెళ్ళికూతురుగా ప్రత్యేక పూజలతో ముస్తాబు చేశారు. దేవతామూర్తుల విగ్రహాలను ఊరేగింపుగా శివాలయానికి తరలించి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపం మీద భక్తుల భాగస్వామ్యంతో కళ్యాణోత్సవాన్ని కనులవిందుగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శివనామ స్మరణ మధ్య కళ్యాణోత్సవాన్ని భక్తి పారవశ్యంతో వీక్షించారు. ఆలయ అర్చకులు భానుశాస్త్రి ఆధ్వర్యంలో అర్చకుల బృందం ఈ కళ్యాణోత్సవాన్ని నిర్వహించింది. కళ్యాణోత్సవం తర్వాత వీరభద్ర హెచ్చరిక, లింగోద్భవ అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్, ఆలయ కమిటీ ప్రతినిధులు ఏపూరి రవీందర్ రెడ్డి, పింగిలి శ్రీనివాస్ లతో పాటు పలువురు నిర్వాహణ కమిటీ ప్రతినిధులు





# శివనామస్మరణతో మార మ్రోగిన హనుమకొండ శైవ క్షేత్రాలు

**ఫిబ్రవరి 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శివరాత్రి పండుగ సందర్భంగా హనుమకొండలోని శైవ క్షేత్రాలు హర హర మహాదేవ శంభో శివ శంకర అంటూ భక్తులు దేవాలయాల్లో శివుని స్మరిస్తూ శివుడి దర్శనం కోసం వేలాదిగా బారులు తీరారు. వేయి స్తంభాల గుడి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ సిబ్బంది, దేవాలయ సిబ్బంది భక్తులకు క్యూ లైన్లు పెట్టి ఎటువంటి ఇబ్బంది కలగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. హన్మకొండలోని ప్రసిద్ధి దేవాలయమైన శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో ఆదివారం తెల్లవారుజామునుండే భక్తులు వేలాదిగా బారులు తీరి శివ దర్శనం కోసం క్యూలో నిలబడ్డారు. శివుని దర్శనం అయ్యేంతవరకు శివ నామ నామస్మరణ జపిస్తూ శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తి పారవశ్యంతో దేవాలయంలో భక్తుల శివనామస్మరణ తో మారుమోగింది. ఆలయ అర్చకులు భక్తులకు శివుని దర్శనం అందే విధంగా ఏర్పాటు చేయడమే కాకుండా వచ్చిన భక్తులందరికీ శివుని ఆశీస్సులు ఉండే విధంగా పూజలు చేశారు. ప్రధాన అర్చకులైన గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో రుద్రేశ్వరాలయంలో పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఒకపక్క వివిపి లకు మరో ప్రక్క భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రధాన అర్చకులు ఉపేంద్ర శర్మ భారీ ఏర్పాట్లు చేశారు. రుద్రేశ్వరాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధరణి కోట అనిల్ భక్తులకు ఎటువంటి అసౌక్యం కలగకుండా త్రాగునీటి వసతి తోపాటు భక్తుల అవసరాలకు అనుగుణంగా భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే వేయి స్తంభాల గుడి వద్ద వేలాదిగా భక్తులు క్యూ లైన్ లో ఉండడంతో ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి , రద్దీ ప్రాంతాల్లో పోలీసుల నియమించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. మరోపక్క వేయి స్తంభాల గుడి లోపల శాంతిభద్ర తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మరియు క్యూ లైన్లో ఉన్న భక్తులు ఒకరి మీద పడి ఒకరు తోసుకోకుండా క్రమ పద్ధతిగా నడిచేటట్లుగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ భారీ ఏర్పాటు చేశారు. పద్మాక్షమ్మ గుట్ట దగ్గర ఉన్న శివాలయం శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వర ఆలయంలో కూడా వేలాది భక్తులు క్యూలో నిలబడి శంభో శంకర హర హర మహాదేవ అంటూ శివనామస్మరణ జపిస్తూ భక్తి పారవశ్యంతో శివుని దర్శనం కోసం ఆదివారం ఉదయం తెల్లవారుజామున మూడు గంటల నుండి నిలబడ్డారు. హనుమకొండలోని అనేక ప్రాంతాల్లో శైవ క్షేత్రాలలో ఆదివారం తెల్లవారుజామునుండే వేలాదిమంది శైవ భక్తులు బారులు తీరి శివుని దర్శనం కోసం ఎదురు చూడ సాగారు. ప్రధానంగా ప్రాచీన శైవ క్షేత్రాలైనటువంటి వేయి స్తంభాల గుడి మరియు సిద్దేశ్వరాలయంలో పెద్ద ఎత్తున భక్తులు చేరుకోవడంతో ఆ ప్రాంతం మొత్తం భక్తి పరవశంతో భక్తుల సందడితో కిటకిటలాడింది ఈ సందర్భంగా హన్మకొండ పోలీసులు ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి వేయి స్తంభాల గుడి తోపాటు పద్మాక్షమ్మ గుట్ట సిద్దేశ్వరాలయ ప్రాంతంలో కూడా వద్ద ట్రాఫిక్ ని నియంత్రణ చేస్తు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు హనుమకొండ లా అండ్ ఆర్డర్ సిఐ మచ్చ శివకుమార్ దేవాలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లో వరుసక్రమంగా వెళ్లే విధంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒకపక్క వీఐపీలు మరోపక్క భక్తులు తో హనుమకొండ లోని దేవాలయాలు ఎక్కడ చూసినా భక్తులతో కిటకిటలాడాయి. ఎక్సైజ్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో వేలాది భక్తులు స్వామి వారికి అర్చన చేయించడం కోసం కోసం ఉదయం నుండి బారులు తీరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమరయ్య, కార్యదర్శి రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు గైని సత్యనారాయణ, కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, అనంతరెడ్డి, ప్రతాపరెడ్డి, దేవేందర్ రెడ్డి, రవిశంకర్, అరుణ, తదితర ఆలయ కమిటీ సభ్యులు తెల్లవారుజామునే ఆలయం కి వచ్చి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు ప్రసాదాలు తదితర సౌకర్యాలను భక్తులకు అందించారు. అర్చనకు వచ్చిన భక్తులందరికీ ప్రధాన అర్చకులైన దినేష్ అయ్యగారు వచ్చిన భక్తులందరూ ఎటువంటి ఇబ్బంది పడకుండా వారికి ఆలయంలో అర్చనలు చేసి శివుని ఆశీస్సులు భక్తులందరికీ అందే విధంగా పూజలు చేశారు.











## శివాలయానికి పోటెత్తిన భక్తులు

**గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గూడూరులోని సనాతన



శివాలయంలో కొలువుదీరి ఉన్న పార్వతీ పరమేశ్వరులను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ముందస్తుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేయగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. పండుగ సందర్భంగా ఆదివారం నుండే శివాలయానికి భక్తుల తాకిడి మొదలైంది. పట్టణ వాసులే కాకుండా మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకొని శివలింగానికి అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సర్వదర్శనం ఒకవైపు జరుగుతుండగానే ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో హోమాలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులుగా ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దర్శనం కోసం వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలోని నాగదేవతల వద్ద నవగ్రహాల వద్ద కూడా పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం తీర్థప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతర

**గంగారం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

గంగారం శివారులోని గుట్టపై వెలసిన గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రతి సంవత్సరం శివరాత్రికి నిర్వహించే గంగమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా జరిగింది ఈ వేడుకల్లో భాగంగా గంగారం గ్రామ పెద్దమనిషి జజ్జరి రాము ఇంటి నుండి అమ్మవారి కళ్యాణానికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు పసుపు కుంకుమలను పూజారులతోపాటు గ్రామస్తులు జాతరకు వచ్చిన భక్తులు డోలి వాయిద్యాల నృత్యాల నడుమ శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుకుంటూ అమ్మవారి గుడికి తరలించారు కళ్యాణోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు ఆదివారం జాతరకు తరలివచ్చిన భక్తజనంతో ఆలయం కిటకిటలాడింది భక్తుల కోరిన కోర్కెలు తీరాలని శివలింగానికి పూజలు నిర్వహించారు కాగా జాతరకు విచ్చేసిన పలువురు కుటుంబ సభ్యులు శివలింగాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో పూజారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## నేడే మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక

**-పట్టణంలో 144(163బిఎన్ఎస్)సెక్షన్ అమల్లో ఉంటుంది**

**-టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక దృష్ట్యా జిల్లా స్పి శబరీష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం నేడు పట్టణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు 144(163బిఎన్ఎస్ఎస్)సెక్షన్ అమల్లో ఉంటుందని టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నలుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా తిరుగొద్దని, విజయోత్సవ ర్యాలీలు, టపాకాయలు కాల్చడం నిర్వహించడం నేరంగా పరిగణించి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. రాష్ట్ర ఎన్నికల కోడ్‌ను ఎవరు ఉల్లంఘించినా చర్యలు తప్పవన్నారు. 144సెక్షన్ అమలులో ఉండనున్నందున వాహనాలను దారి మళ్లించినట్లు తెలిపారు. ఇల్లందు వైపు నుండి రైల్వే స్టేషన్ వైపు వెళ్లే అన్ని రకాల వాహనాలను వైఎస్సార్ సెంటర్ నుండి బైపాస్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్, ఎఫ్ఆర్‌వో సెంటర్ వెళ్లాలని సూచించారు. నెహ్రూ సెంటర్ వెళ్లే వాహనాలు ఫ్లైఓవర్ మీదుగా కురవి గేట్ నుండి వెళ్లాలన్నారు. రైల్వే స్టేషన్ నుండి ఇల్లందు వైపు, నెహ్రూ సెంటర్, కురవి రోడ్ వైపు వెళ్లే వాహనాలు ఎఫ్ఆర్‌వో సెంటర్ నుండి డైవర్షన్ తీసుకోవాలన్నారు. ప్రజలందరు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని సీఐ సూచించారు.

## శివనామ స్మరణతో
## మారుమోగిన మానుకోట

**-భక్తులతో కిటకిటలాడిన శివాలయం**

**-ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు ఉదయాన్నే లేచి తలంటు స్నానాలు ఆచరించి పండ్లు,ఫలహారాలతో ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో ఉదయం 3.30గంటలకు గర్భాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు రంగావఝ్జుల సుధాకరశాస్త్రీ స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం 7గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయంలో జరిగే అభిషేకాల్లో పాల్గొనడం ద్వారా సర్వ సౌఖ్యములు, ఆరోగ్యం, బలం, ఐశ్వర్యాభివృద్ధి, దు:ఖనాశనం, పుత్రలాభం, వ్యాది నాశనం, సర్వ సంపద వృద్ధి, మహాపాపహరము, సర్వదోషనిష్పత్తి, కీర్తి సర్వకార్యజయం తదితర లాభాలు కలుగుతాయన్నారు. రాత్రి 10గంటల సమయంలో స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి 12.30గంటలకు లింగోద్భవ కాలంలో గర్భగుడిలో స్వామివారికి 12రకాల ద్రవ్యములతో రుధ్రాభిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి తగు ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాడి గేదెలు పంపిణీ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



మండలంలోని ఇంచెన్ చెరువుపల్లి గ్రామంలో నిర్మాణ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ సభావత్ ఇస్తా 13 పాడి గేదెలను పంపిణీ చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం జీవనోపాధి కింద గ్రామంలోని నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసి 13 పాడి గేదెలను పంపిణీ చేసినట్లు నిర్మాణ ఆర్గనైజేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు భరత్,ఉప సర్పంచ్ సరిత, వార్డు సభ్యులు సునీత, రాజు, చంద్రు, మురళి, ప్రవళిక, స్రవంతి, సంపత్, కామ సంపత్, వెంకన్న, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-కాళేశ్వరంలో శివరాత్రి ఏర్పాట్లపై ఎస్పీ నిఘా.**

**-స్వామివారిని దర్శించుకున్న ఎస్పీ సంకీర్త్**

**మహదేవపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షి ణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదివారం పర్యవేక్షి ంచారు. ఆలయ పరిసరాలు, గోదావరి పుష్కర ఘాట్లు మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**-భారీ బందోబస్తు..కట్టుదిట్టమైన నిఘా...**

ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును మరింత పటిష్టం చేయాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే స్పందించాలని డ్యూటీలో ఉన్న సిబ్బందిని ఆదేశించారు.

**-పుష్కర ఘాట్లు..తెప్పోత్సవం...**

భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే పుష్కర ఘాట్లను, తెప్పోత్సవం నిర్వహించే ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. నదీ తీరంలో భక్తుల రక్షణ కోసం గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.

**-ట్రాఫిక్ కష్టాలు లేకుండా పక్కా ప్లాన్..**

కాళేశ్వరానికి వచ్చే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ కట్టుదిట్టంగా ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. అనుమతి ఉన్న వాహనాలను మాత్రమే నిర్ణీత ప్రాంతాల్లోకి అనుమతించాలని, నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలపాలని, రోడ్లపై వాహనాలు నిలిపి భక్తులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**-వృద్ధులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత..**

క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి వేచి ఉండకుండా క్రమబద్ధీకరించాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరియు మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పని చేసే ప్రతి పోలీస్ అధికారి భక్తులతో మర్యాదగా వ్యవహరిస్తూనే, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఈ సందర్భంగా తెలిపారు. వారివెంట కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ, భూపాల్లి డిఎస్పీ సంపత్ రావు, మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవంలో కూచిపూడి నృత్య సౌరభం

**మంత్రముగ్ధులైన సందర్శకులు..!**

**మహదేవపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవ సందర్భంగా ఆదివారం సాయంత్రం సులోచన కళాక్షేత్రం, నాట్య గురువు వేముల రాధిక సతీష్ శిష్య బృందం అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలు సందర్శకులను, భక్తులను పూర్తిగా ఆకట్టుకుని, ఆనందాన్ని, భక్తి భావాన్ని పెంచాయి.చిన్నారుల ప్రతిభలు మెరిసిన నృత్య వేదికకార్తికేయ, వర్ణిక, క్రితిక, శ్రీనిక, అదితి, మీనాక్షి , రితిక, చార్విక, జశ్విత, అక్షి త, హర్ష నందిని, నాగద్రితి, శిరీష, తనుశ్రీ, శ్రీజ వంటి చిన్నారులు తమ అసాధారణ ప్రతిభను, స్థిరత్వాన్ని, భావోద్వేగ నటనను చాటుకున్నారు. వారి చిన్న చేతుల్లోంచి బయటపడిన నృత్య సౌరభం దేవాలయ వాతావరణాన్ని మరింత దైవికంగా మార్చింది. గురువు వేముల రాధిక సతీష్ మార్గదర్శకత్వంలో ఈ చిన్నారులు కష్టపడి సాధన చేసిన ఫలితం ఈ ప్రదర్శనల్లో కనిపించింది.శివ భక్తి రసాలు పెట్టిన ప్రధాన అంశాలు రాధిక శిష్య బృందం ప్రదర్శించిన ఖివిఘ్నేశ్వర కీర్తనఖి, ఖిశివ పంచాక్షరిఖి, ఖిశివాష్టకంఖి, ఖినీలకంఠ నిరంజనఖి అనే అంశాలు భక్తుల మనసులను గాఢ భక్తితో కప్పేశాయి. ప్రతి ముద్ర, ప్రతి భరతనాట్య స్పందనలో శివుని మహిమలు, భక్తి భావాలు ప్రతిబింబించాయి. సందర్శకులు ఈ నృత్యాలకు మనసు బిగుసుకుని, ఆరికట్టుకుని చూశారు. ఈ ప్రదర్శనలు సాంస్కృతిక ఉత్సవాలకు ఒక మైలురాయిగా నిలిచాయి. దేవాలయ కమిటీ సభ్యులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కళా ప్రదర్శనలు జరపాలని సూచించారు.




## మహా శివరాత్రి రద్దీలో కాంగ్రెస్ నాయకుల సేవాభావం

**అనారోగ్య భక్తుడికి వీల్‌చైర్ సహాయం**

**పలిమెల(కాళేశ్వరం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీ మధ్య మానవత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ నాయకులు లేతకరి రాజబాపు, కాత్రేవుల నవీన్ యాదవ్ సేవాభావంతో ముందుకు వచ్చారు. అనారోగ్య భక్తుడికి వెంటనే స్పందించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన మహా శివరాత్రి వేడుకలకు శివుని దర్శనార్థం వచ్చిన ఒక భక్తుడు అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఇబ్బంది పడుతున్నట్లు గమనించిన నాయకులు వెంటనే స్పందించారు. వీల్‌చైర్ సహాయంతో స్వయంగా ఆలయ దర్శనం పూర్తి చేయించేందుకు సహాయం చేశారు. భక్తుడు సుఖంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసి, అవసరమైన సహాయం అందించారు. ఈ సేవాభావం అక్కడున్న భక్తుల ప్రశంసలు అందుకుంది. "పదవులు ప్రజలకు సేవ చేయడానికే" అన్న నానుడికి తగిన విధంగా వారు ప్రవర్తించారని పలువురు అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో స్పందించిన ఈ నాయకులను అభినందించారు. కష్టంలో ఉన్నవారికి తోడుగా నిలవడం నిజమైన సేవా ధర్మమని కొనియాడారు. నాయకుల సంతోషం మహా శివరాత్రి వంటి పుణ్యదినాన ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం ద్వారా మనసుకు ఆనందంగా ఉందని లేతకరి రాజబాపు మరియు కాత్రేవుల నవీన్ యాదవ్ తెలిపారు.

## కేయూ క్రాస్ కంట్రీ పురుషుల జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రోహతక్ లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ క్రీడాకారులు పాల్గొంటారని ఆచార్య వెంకయ్య తెలిపారు.